## వైస్సార్ పెన్షన్ కానుక పంపిణిచేసిన ఎమ్మెల్యే



వివరాలు 2లో

సూర్య
నీతి దినపత్రిక
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శుక్రవారం 5 జనవరి 2024 : పేజీలు 13

### చేయి చేయి కలుపుదాం..

## రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం!



**రాయచోటి, మేజర్ న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల అన్న వైఎస్ జగన్‌తో విభేదించి తెలంగాణకు వెళ్లిపోయి సొంత రాజకీయ పార్టీ పెట్టుకున్న షర్మిల తెలంగాణ ఎన్నికలకుముందు పెద్దహంగామా సృష్టించింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఉద్దండుల అభిప్రాయాన్ని గౌరవించి సైలెంట్ అయిపోయింది. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని పలువురు రాజకీయ నేతలు అనుకున్న విషయం అందరికి తెలిసిందే.కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సమక్షంలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలోతన పార్టీ వైఎస్సార్టీపీని హస్తం పార్టీలో విలీనంచేసి తానూ కూడా కాంగ్రెస్ కండువా కప్పుకుని అదే పార్టీలో చేరిపోయింది.కాంగ్రెస్ పార్టీలో షర్మిలమ్మ ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాలలోని పార్టీ శ్రేణులు, వైయస్ అభిమానులు, కార్యకర్తలు కేక్ కట్‌చేసి, ఒకరికొకరు తినిపించుకొని, మిఠాయి పంచిపెట్టి కాంగ్రెస్ పార్టీలోకి వైఎస్ షర్మిలమ్మ వచ్చేసిందండోచ్..! అంటూ హర్షం వ్యక్తం చేస్తూ ఆనందంగా, సంతోషంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో పండగ వాతావరణాన్ని సృష్టించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ మీద అబండాలు మోపి, పార్టీ పెట్టి, మోడీతో చేతులు కలిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మిగతా 2లో

### రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు

# పకడ్బందీగా నిర్వహించండి

-ఆరోగ్య శ్రీ యాప్ ప్రతి ఒక్కరూ డౌన్ లోడ్ చేసుకోవాలి

-కొత్త అరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయాలి -జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, అధికారులకు సూచించారు. గురువారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష, ఐసిడిఎస్, రీ సర్వే మూడవ దశ, తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెయస్.జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 2 నుంచి జరుగుతున్న రెండో విడత జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలన్నారు. వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సమస్యలున్న వారిని గుర్తించి ఆ వివరాలు స్థానిక వైద్య సిబ్బందికి అందజేయాలన్నారు. ప్రజలు వైద్య శిబిరాలకు హాజరయ్యేందుకు వీలుగా ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ఆఫీసర్లు పేషెంట్లకు సహకరించాలన్నారు. రోగులకు ఎవరికైనా పెద్ద చికిత్సలు అవసరమైతే ప్రభుత్వ సర్వజన వైద్యశాల, నెట్వర్క్, ఏరియా ఆసుపత్రులకు రెఫర్ చేయాలన్నారు. సంబంధిత వైద్య పరీక్షలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి వస్తే ఆ పేషెంట్ ను డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో నిర్వహించే రెండో విడత జగనన్న సురక్ష క్యాంపులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొనేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. వైద్య శిబిరాల్లో ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లతో మిగతా 2లో



వివరాలు 3లో

### కూటమి గెలుపునకు ప్రజాసంఘాల మద్దతు కూడగడతాం

### ఇరు వర్గాల ఘర్షణ-ఇద్దరు మృతి





వివరాలు 4లో

### లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే పార్టీ వైసీపీ

## వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ విజయవంతం



**కాశినాయన మేజర్ న్యూస్:** కాశి నాయన మండలం నరసాపురంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంవద్ద రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అటువంటి వైఎస్ఆర్ పెన్షన్ కానుక కార్యక్రమములో భాగంగా రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన వాగ్దానం మేరకు 2023వ సంవత్సరంలో 2,750 ఉన్న పెన్షన్ కానుకన ను 2024 సంవత్సరము జనవరి నుండి, పరిపాలన, ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకుఇకపై ప్రతినెల వైఎస్ఆర్ పెన్షన్ కానుకను 3000 రూపాయలకు పెంచడం అనేది సంతోషకరమైనటువంటి విషయమని ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకున్నామని వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బద్వేల్ నియోజకవర్గ డాక్టర్ సుధా, బద్వేల్ నియోజకవర్గ దేవసాని గోవిందరెడ్డి కుమారుడు బద్వేల్ వైయస్సార్ పార్టీ యువ నాయకుడు అయినా ఆదిత్య రెడ్డి కాశి నాయన మండలం ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బసిరెడ్డి మైథిలిరెడ్డి వైయస్ఆర్ పార్టీ మండలం కన్వీనర్ అయిన గుండం హనుమంతు రెడ్డి,వైస్సార్ పార్టీ మండల నాయకులు రామసుబ్బారెడ్డి, మండల సర్పంచులు, పెన్షన్ లబ్ధిదారులు, మండల గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొనే విజయవంతం చేశారు.

## షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం

### -పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి



**చెన్నూరు మేజర్ న్యూస్:** వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరికతో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చిందని కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.షర్మిల ఇడుపులపాయకు రావడంతో ఆమెను మర్యాదక పూర్వకంగా కలిసినట్లు ఆయన తెలిపారు.గురువారం చంద్రశేఖర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో వైఎస్అర్టీపీని విలీనం చేయడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చిందని తన తండ్రి బాటలోనే కూతురు నడవడం సంతోషంగా ఉందన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారని అయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు.తండ్రి ఆశయాలు కొనసాగించడం కోసం కాంగ్రెస్ లో షర్మిల చేరడం అభినందనియమన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రావడం తథ్యంమన్నారు.రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ నాయకుల్లో నూతనోత్సహం తీసుకువచ్చిందని అయన నాయకత్వంలో పనిచేయడానికి యువత సిద్ధంగా ఉన్నారన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద నలుగురికి మంజూరైన 5 లక్షల 84 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గురువారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీముని పల్లి లక్ష్మీదేవి నాగరాజు, రాజుపాలెం మండలం పార్టీ అధ్యక్షుడు గుద్దేటి రాజారాం రెడ్డి, ప్రొద్దుటూరు మున్సిపల్ 22వ వార్డు ఇంచార్జ్ షేక్ హిదాయత్, రాజుపాలెం వైఎస్ఆర్సిపి పార్టీ ఇన్చార్జ్ ఇంద్రసేనా రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## 7న పట్రా కులస్తుల ఆత్మీయ సమావేశం

**సిద్ధవటం మేజర్ న్యూస్:** పట్రా కులస్తుల ఆత్మీయ సమావేశం జయప్రదం చేయాలని ఒంటిమిట్ట దేవస్థానం మాజీ చైర్మన్ బొద్దే సుబ్బనాయుడు, పట్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలుపుల శ్రీనివాస్ నాయుడు, రాష్ట్ర కొశాధికారి సారె రామనాయుడు తెలిపారు. సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీలోని భాకరాపేట, మిట్టపల్లె, ఒంటిమిట్ట మండలం పట్రపల్లె గ్రామాల్లోని పట్రా కులస్తులును ఈనెల 7వతేదిన ఖాజీపేటలోని టీటీడీ కళ్యాణ మండపంలో జరిగే పట్రా కులస్తుల ఆత్మీయ సమావేశంకు తరలిరావాలని వారు ఆహ్వాన పత్రికలను పట్ర కుల గ్రామ పెద్దలతో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట దేవస్థానం మాజీ చైర్మన్ బొద్దే సుబ్బానాయుడు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలుపుల శ్రీనివాసులు నాయుడు, రాష్ట్ర కోశాధికారి సారే రామానాయుడు, కూనపూరి శివరాం, నరసింహ, స్థానిక పట్రా కులస్తులు పాల్గొన్నారు.



# వైస్సార్ పెన్షన్ కానుక పంపిణిచేసిన ఎమ్మెల్యే

**ములకలచెరువు, మేజర్ న్యూస్:**ములకలచెరువు మండలంలోని స్థానిక కేజీఎన్ ఫంక్షన్ హాల్లో తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి వైస్సార్ పెన్షన్లు పాత పెన్షన్లు 6745 కొత్త పెన్షన్లు 105 మందికి రూ 3000 పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 3000 రూపాయలను మాటతప్పకుండా ఇచ్చారని ఎన్నోఅభివృద్ధి కార్యక్రమాలు చేశారని వచ్చేఎన్నికలలో మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమానికి మండల ఎంపీపీ సాయిలీలా, జడ్పిటిసి మోహన్ రెడ్డి, వైస్ఎంపిపి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రజని సురేంద్ర, ప్రత్యేక అహ్వానితులు – కోఆప్షన్ సభ్యులు,సింగిల్ విండో చైర్మన్, మాజీ సింగిల్ విండో చైర్మన్, మండల వైసీపీ కన్వీనర్ మాధవరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ రవీందర్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, ఆలయ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, పిఎంఈజిపి మెంబెర్, ఆర్.బి.కె చైర్మన్,సోషల్ మీడియా కన్వీనర్లు కోకన్వీనర్లు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, స్కూల్ కమిటీ చైర్మన్ లు,వాలంటీర్లు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం!



**(మొదటి పేజీ తరువాయి)**అధికారంలోకి రావడానికి ముఖ్య కారణమైన జగనన్న బాణం రివర్స్ అయిందని చెప్పవచ్చు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరికతో ఇంతకాలం పార్టీకి దూరంగా ఉన్న నాయకులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులందరూ కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం మెండుగా ఉన్నాయి. రాబోయే రోజుల్లో వైయస్సార్ ఆశయాలు కొనసాగించుటకు, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లడానికి, రాహుల్ గాంధీని భారతదేశ ప్రధాని చేయుటకు ముఖ్య పాత్ర పోషించగలదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా అమలు, ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీం అమలు, మూడు లక్షల వరకు రైతులకు రుణమాఫీ, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ'మైనార్టీలకు సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయం అమలు, మహిళలకు సాధికారత, అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు వంటి స్లోగన్లు ప్రచార అస్త్రాలుగా మలుచుకుని 'చేయి చేయి కలుపుదాం.. రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం.. అంటూ వైయస్ షర్మిల ప్రజల ముందుకు అతి త్వరలో వచ్చే అవకాశం ఉంది. దీని ప్రభావం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై పడవచ్చును.

## పకడ్బందీగా నిర్వహించండి

**(మొదటి పేజీ తరువాయి)**పాటు 162 రకాల మందులు, 18 రకాల శస్త్రచికిత్సల కిట్లు, 14 రకాల ఎమర్జెన్సీ కిట్లు తదితరాలను అందుబాటులో వుంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేసి వైద్య సిబ్బంది ఇంటింటి క్యాంపెయిన్ వెళ్ళినప్పుడు ప్రజలు ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేసుకున్నారా లేదా అనేది ఖచ్చితంగా వంద శాతం వెరిఫై చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ యాప్ డౌన్లోడ్ చేసుకునే విధంగా ఏఎన్ఎంలు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్లు, మండల ప్రత్యేక అధికారులు ఆస్పత్రులకు వస్తున్న పేషంట్ల రెఫరెల్స్ ను పరిశీలించాలన్నారు. ఆరోగ్య సురక్ష క్యాంపులలో కంటికి సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి కంటి సమస్యలను పరిష్కరించాలన్నారు. కంటి జబ్బులను ఎక్కువగా జిజిహెచ్‌కు రెఫర్ చేయకుండా సంబంధిత ఏరియా ఆసుపత్రిలో క్యాటరాక్ ఆపరేషన్ లు నిర్వహించేలా చూడాలన్నారు. డ్రగ్స్ కౌంటర్లో ఫార్మాసిస్టు తప్పనిసరిగా ఉండేటట్లు చూడాలన్నారు. క్యాంపులు నిర్వహించిన అనంతరం ప్రతిరోజు ఫీడ్బ్యాక్ అందించాలని, క్యాంపులో ఏమైనా సమస్యలు వచ్చాయా, వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనేది ప్రోగ్రాం ఆఫీసర్లు తెలియజేయాలన్నారు. ఓపి డేటా పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు వంద శాతం ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన ఆపరేటర్లు ప్రతిరోజు ఓపి ఎంతవచ్చింది, ఎంత ఆన్లైన్లో ఎంట్రీచేశారు జాగ్రత్తగా చూడాలన్నారు.జిల్లాలోని రేషన్ షాపులకు వచ్చిన పౌష్టి కాహారం కిట్లను వెంటనే ప్రతి అంగన్వాడీ కేంద్రానికి చేరేటట్లు చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో సిబ్బంది సమయపాలన పాటించి సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు.రీ సర్వే పూర్తయిన గ్రామాలలో స్టోన్ ప్లాంటేషన్ 100% పూర్తి కావాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కొండయ్య, డాక్టర్లు, వ్యవసాయశాఖ జెడి చంద్రణాయక్, తదితరులు పాల్గొన్నారు.

## తెల్లపాడులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలో గురువారం సాయంత్రం "బాబు షిరిడి భవిష్యత్తు గ్యారంటీ" కార్యక్రమంలో భాగంగా తెల్లపాడు మాజీ సర్పంచ్ దామిరెడ్డి ఈశ్వర్ రెడ్డి, తెల్లపాడు బూత్ కమిటీ కన్వీనర్ బిజీ వేముల రోసిరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆశయాల కోసం భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ద్వారా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కుటుంబాలకు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేసేందుకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని ఆయన చేసే ప్రతి కార్యక్రమానికి మానవత్వంతో ప్రతి ఒక్కరూ సహకరించి ఆయన ఆశయాన్ని నెరవేర్చాలని కోరారు ఈ సందర్భంగా బాబు శ్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ పత్రాలు కరపత్రా లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తెల్లపాడు బూత్ కమిటీ కన్వీనర్ రోసిరెడ్డి టిడిపి ఎస్సీ సెల్. జిల్లా సెక్రెటరీ ఓ సత్యం, టిడిపి నాయకులు పి. సంజీవ, మీసాల అంకయ్య, దూలం వారిపల్లె బూత్ కమిటీ కన్వీనర్ తిమోతిరాజ్ ప్రసన్నకుమార్ కొండేపోగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ రంగనాథ స్వామి క్యాలెండర్ ఆవిష్కరణ

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:**పులివెందుల పట్టణంలో వెలసిన ప్రముఖ క్షేత్రమైన శ్రీరంగనాథ స్వామి ఆలయ నూతన సంవత్సర క్యాలెండర్ను గురువారం సాయంత్రం ఆలయ కార్య నిర్వహణ అధికారి కొట్టే వెంకటరమణ, శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్ర ప్రసాద్, కౌన్సిలర్ కొండలరావు తదితరులు ఆవిష్కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ ఆలయంలో క్యాలెండర్లను ఉంచి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. మొట్టమొదటిసారిగా శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం ఆలయ క్యాలెండర్ను తీసుకువచ్చిన శ్రీ రంగనాథ ట్రస్ట్చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులును అందరూ అభినందించాలని ఈవో వెంకటరమణ పేర్కొన్నారు. స్వామివారి క్యాలెండర్ను ఎంతో శ్రమకోర్చి తీసుకురావడం అందరికీ స్వామి వారి దర్శన భాగ్యం కలిగించడం సంతోషకరమని శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్ తెలిపారు. అలాగే క్యాలెండర్ ను ఎంతో శ్రమకు వచ్చి ప్రచురింప చేసేందుకు ముందుకు వచ్చిన శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులును కౌన్సిలర్ కొండలరావు ,మేడం దినేష్ గుప్తా తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నేత అంగడి నాగేంద్ర, ఫైనాన్షియర్ సర్వేశ్వర, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు, జర్నలిస్ట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుభవంలో వున్న భూమి ఇవ్వాలని దౌర్జన్యం చేయడం తగదు



**సిద్దవటం మేజర్ న్యూస్:** 40 సంవత్సరాలుగా తమ అనుభవంలో ఉన్న భూమి ఇవ్వాలని దౌర్జన్యం చేయడం తగదని యేకుల రామచంద్రా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ సిద్దవటం మండలంలోని మందపల్లి సర్వే నెంబర్ 32,33,34 లోని 1.70 ఎకరాలు భూమిని గత 40 సంవత్సరాల నుంచి పసుపు, అరటి, వరి పంటలు సాగు చేశామన్నారు. ఆయా భూమిలో 20 సంవత్సరాల టేకు చెట్లు, భూమికి చుట్టూ ఫెన్సింగ్, పైపులైను, 23 సంవత్సరాల నుంచి తన భూమికి విద్యుత్ సర్వీస్ నెంబర్ 48 కూడా ఉందని తన తల్లి యేకుల వెంకట సుబ్బమ్మ, తాను ఉమ్మడిగా విద్యుత్ ని వినియోగించుకుంటు న్నామన్నారు. అయితే సదరు భూమి తమదని శివునిపల్లి గ్రామానికి చెందిన వారు దాసరి సుబ్బలక్షుమ్మ, దాసరి అనుపుల్లయ్య లు తమపైకి దౌర్జన్యం చేస్తున్నారన్నారు. తనకు ఆరోగ్యం సరిగా లేదని ఏదయినా జరిగితే వారే కారణమన్నారు. తాను సదరు భూమికి సంబందించి సిద్దవటం కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ కూడా తెచ్చుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

## విషప్రచారాన్ని నమ్మి మోసపోరాదు :ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికలలో ప్రజలు ప్రజలు విష ప్రచారాన్ని నమ్మి మోసపోరాదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సూచించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టిడిపి నాయకులు, ప్రతిపక్షాలు తాము అభివృద్ధి చేయడం లేదని విష ప్రచారం చేస్తున్నాయని, ఈ ప్రచారాన్ని ప్రజలు నమ్మరాదని వివరించారు. తమ ప్రభుత్వం పేదల పక్షపాతి అని విద్య, వైద్యం, ఆరోగ్యం కోసం ఈ ప్రభుత్వం అధికంగా ఖర్చు చేస్తోందని తెలిపారు. వారు అబద్ధాన్ని నమ్ముకుంటే, వైసీపీ మాత్రం తాము చేసిన సేవనే నమ్ముకుందని వివరించారు. రానున్న ఎన్నికలలో ప్రజలు టిడిపికి గుణపాఠం చెప్పి, వైసీపీకి మరోసారి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు.

## ఒంటరి మహిళపై హత్యాయత్నం



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**పొలం వద్ద ఆవులు మేపుకుంటున్న ఒంటరి మహిళపై ప్రత్యర్థులు గొంతుకు టవలు బిగించి దాడి చేసి హత్యా యత్నానికి పాల్పడ్డారు. కురబలకోట మండలంలో గురువారం వెలుగు చూసిన ఘటనపై బాధితురాలు కుటుంబీకులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. కురబలకోట మండలం, తెట్టు పంచాయతీ, యనమలవారి పల్లి కు చెందిన లేట్ చిన్న వెంకటరమణ భార్య వై శ్యామలమ్మ(45) కు ఆమె బావగారైన పెద్ద వెంకటరమణ కుటుంబానికి ఆస్తి తగాదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆమె రోజు మాదిరిగానే తన పాడి ఆవులను వ్యవసాయ పొలం వద్దకు మేతకు తోలుకుని వెళ్ళింది. అప్పటికే అక్కడ కాపు కాసి ఉన్న శ్యామలమ్మ బావ పెద్ద వెంకటరమణ, అతని కుమారుడు బాలాజీ పథకం ప్రకారం శ్యామలమ్మను హతమార్చడానికి గొంతుకు టవల్ బిగించి దాడి చేసి తీవ్రంగా గాయపరిచి హత్యా యత్నానికి పాల్పడ్డారు. స్థానికులు గమనించి బాధితురాలని 108 లో చికిత్స కోసం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు. దీంతో ఆమె ప్రాణాపాయం తప్పి కోలుకుంటుంది. ఘటనపై బాధితురాలి కుటుంబీకులు ముదివేడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ ముబీన్ తాజ్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



**తొండూరు మేజర్ న్యూస్:**రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమవుతుందనిబాబు షూర్యుటీ–భవిష్యత్ గ్యారెంటీ బీటెక్ రవితో అడుగేద్దాం కార్యక్రమంలో భాగంగా గురువారం పులివెందుల నియోజకవర్గం: తొండూరు మండలంలోని చెన్నంపల్లె, యదవారి పల్లె గ్రామాలలో లిటీడీపీ–జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలనులి ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటువేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని చెన్నంపల్లె, యదవారి పల్లె గ్రామ ప్రజలను అభ్యర్థించినలి లిపులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ సోదరుడు పులివెందుల నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మారెడ్డి జయభరత్ రెడ్డిలి ఈ కార్యక్రమంలో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివమోహన్ రెడ్డి,చెన్నంపల్లె, యదవారి పల్లె టీడీపీ నాయకులు గంగయ్య, మహేష్, మల్లేష్, మారుతి యాదవ్ మునిశేఖరా, ఆనంద్, తొండూరు మండల నాయకులు కంచిరెడ్డి, మల్లెల నాగిరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, ఇనగళూరు బాబు రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రమౌళీశ్వర రెడ్డి, రామసురా రెడ్డి నాగా ఆంజనేయ రెడ్డి, సుబ్బారెడ్డి, మారుతీ దేశాయి రెడ్డి, జగన్ రెడ్డి, రవికుమార్ రెడ్డి,గవేంద్ర రెడ్డి, గంగా శేఖర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, రామాంజనేయులు రెడ్డి, బాలగంగి రెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఇరు వర్గాల ఘర్షణ-ఇద్దరు మృతి





**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** కడప జిల్లా బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో గల ఎరుకల కాలనీ ఎదురుగా ఉన్న టీ బంకు వద్ద చిన్నపాటి గలాటాతో ప్రారంభమైన వాదన హత్యలకు దారితీసింది . ఈ సంఘటనకు సంబంధించి బద్వేల్ అర్బన్ సిఐ వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని గాంధీనగర్‌కుచెందిన పసుపులేటి ప్రశాంత్, పసుపులేటి సాయికుమార్ లు గురువారం ఉదయం 11 గంటల సమయంలో సుమిత్రానగర్ కు చెందిన లకిడి ప్రమోద్, లకిడి నిఖిత్ అనే ఇద్దరితో గొడవ పడ్డారు. ఈ గొడవలో ప్రశాంత్, సాయికుమార్‌లు కలిసి ప్రమోద్‌పై దాడి చేశారు. ఈ విషయాన్ని ప్రమోద్ తన తండ్రి విజయ భాస్కర్‌కు తెలియజేశారు. 12 గంటల సమయంలో అదే టీ బంకు వద్ద విజయభాస్కర్ వారి పిల్లలైన ప్రమోద్, నికిత్‌లు టీ బంకువద్దకు వచ్చారు. పసుపులేటి ప్రశాంత్ (25), సాయికుమార్ (23) అక్కడే ఉన్నారు. విజయ్ భాస్కర్ తన పిల్లలపైన ఎందుకు దాడి చేశారని వారిని అడగడంతో అతనిపై కత్తితో వారు దాడి చేశారు. దాడి నుంచి తప్పించుకున్న విజయభాస్కర్ అదే కత్తితో వారిపై దాడిచేశారు. ఈ దాడిలో ప్రశాంత్ అక్కడికక్కడే మృతి చెందగా, సాయికుమార్ తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి తీవ్రంగా గాయపడిన సాయికుమార్‌ను బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సాయికుమార్ మృతి చెందారు . అలాగే గాయపడిన విజయభాస్కర్ ప్రమోద్‌లను ఆసుపత్రికి తరలించి చికిత్స అనంతరం ముగ్గురిని అరెస్టుచేసి కేసు నమోదుచేసినట్లు సీఐ యుగంధర్ తెలిపారు. అలాగే మృతి చెందిన వారి ఇద్దరినీ పోస్ట్‌మార్టం నిమిత్తం బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదుచేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## 6న ఆలయ పునఃనిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

**-వెల్లాల పుణ్యక్షేత్రంలో ఏర్పాట్లు**



**రాజుపాళెం, మేజర్ న్యూస్:** పురాతన వెల్లాల శ్రీ సంజీవరాయస్వామి ఆలయ పునఃనిర్మాణానికి ఈనెల 6వ తేదీన శనివారం ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ చేస్తారని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు తరలి రావాలని వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పో రెడ్డి నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వెల్లాల పుణ్యక్షేత్రంలో భూమి పూజ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను వైసిపి మండల నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఆలయ పరిసరాలు స్టేజి నిర్మాణం శిలాఫలకం ఇక్కడికి వచ్చిన ప్రజలకు భోజన ఏర్పాట్లలో భాగంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మండపాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఈ భూమిపూజ కార్యక్రమం జరుగుతుందన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు ప్రజలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఈ భూమి పూజ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వస్తారని అందుకు అనుగుణంగా ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అకుంఠిత పట్టుదలతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ ఆలయ పునఃనిర్మాణనానికి మొదటి విడతగా 3. 55 కోట్లు మంజూరుచేశారు అన్నారు. ఇంచార్జి ఎంపీపీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆలయ పునఃనిర్మాణం ఎమ్మెల్యే సారథ్యంలో అత్యంత అద్భుతంగా నిర్మాణం జరుగుతుందన్నారు. క్రమేపి శిథిలావస్థకు చేరుకుంటున్న ఈఆలయాన్ని ఎలాగైనా పునఃనిర్మాణం చేయాలని ఎమ్మెల్యే సంకల్పం నెరవేరబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గుద్దేటి రాజారాం రెడ్డి పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి మాజీ కౌన్సిలర్ పెద్దిరెడ్డి శౌరి సుభాష్ రెడ్డి సచివాలయం కన్వీనర్ వెలవలిశేఖర్ రెడ్డి మండల వైసిపి నాయకులు కానాల బలరామిరెడ్డి గోపల్లె సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి మండల వైసీపీ యువ నాయకుడు గౌతమ్ రెడ్డి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కూటమి గెలుపునకు ప్రజాసంఘాల మద్దతు కూడగడతాం

**- జనసేన పార్టీ నాయకులు గంగారపు రాందాస్ చౌదరి**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** త్వరలో రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో జనసేన – టిడిపి కూటమి గెలుపే లక్ష్యంగా ప్రజాసంఘాల మద్దతు కూడగడుతున్నామని జనసేన పార్టీ నాయకులు గంగారపు రాందాస్ చౌదరి పేర్కొన్నారు.జనసేన టీడీపీ పార్టీలకు మద్దతు ఇవ్వమని మిత్రులు,ఉద్యమం సహచరులు,సమాజం పట్ల అంకిత భావం ఉన్న బాస్ అధినేత పీటీఎం శివ ప్రసాద్ ని వ్యక్తిగతంగా కలసి మాకు రాబోయే ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఇవ్వమని కొరడానికి జనసేన నాయకులు కార్యకర్తలు కలిసి ఆయన కార్యాలయంకి రావడం,కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.వారు కూడా వీసీకే పార్టీ బాస్ పార్టీ లతో కలిసి పయనిస్తున్నారు కాబట్టి వారు కూడా పార్టీ నాయకులతో చర్చించి నిర్ణయం తీసుకొంటామన్నారన్నారు. మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు,పుంగనూరు ప్రజల ఆత్మభిమానాన్ని ఇప్పుడున్న ఎమ్మెల్యే,ఎంపీ,మంత్రి కలసి అన్ని అర్హతలు ఉన్న మదనపల్లిని జిల్లాగా చేయకుండా ద్రోహం చేస్తే జనసేన,బాస్ అన్ని పార్టీలు కలసి పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ సందర్భంగా జనసేన – టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు కాగానే పవన్ కళ్యాణ్,చంద్రబాబులతో మాట్లాడి మదనపల్లిని జిల్లాగా ప్రకటిస్తామన్నారు.అనంతరం పిటియం శివప్రసాద్ మాట్లాడుతూ మా పార్టీ ఇండియా కూటమిలో ఉందని,కాబట్టి పార్టీ పెద్దల సూచనల మేరకు పార్టీ కార్యవర్గ సభ్యులతో మాట్లాడి ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకొని చెప్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం,రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర,పట్టణ అధ్యక్షులు నాయని జగదీష్,రూరల్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్,రాజారెడ్డి, పట్టణ సెక్రటరీ నాగవేణి,పట్టణ ప్రధాన కార్యదర్శి ఆది నారాయణ, లవన్న,పట్టణ ప్రధాన కార్యదర్శి నవాజ్,పట్టణ సెక్రటరీ జనార్దన్,సెక్రటరీ అర్జున,చంద్ర, నరేష్,దినకర్,సత్య పాల్గొన్నారు.





## పెన్షన్లను పంపిణీ చేసిన సర్పంచ్ కొనిరెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫించన్ల విషయంలో ఇచ్చిన హామీ నేపథ్యంలో నూతన సంవత్సరం 2024 జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ 3వేలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా గురువారం కొత్తపల్లి పంచాయతీ సచివాలయ కార్యాలయం నందు సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, పంచాయతీ పరిధిలోని 61 మంది లబ్ధిదారులకు నూతన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు 13వ వార్డు మెంబర్ కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, వార్డు మెంబర్లు ఇస్మాయిల్, వెంకట సుబ్బయ్య, సాబీర్, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## జూదారుల అరెస్ట్

**-సీఐ భాస్కర్ రెడ్డి..**

**కడప బ్యూరో మేజర్ న్యూస్:**
జూదమాడుతున్న ఏడు మందిని పోలీసులతో కలిసి అరెస్టు చేసిన ఎస్పై మధుసూదన్ రెడ్డి, కడప నగరం పాత బస్టాండ్ నుంచి రవీంద్ర నగర్ కు వెళ్లే బ్రిడ్జి కింద జూదం ఆడుతున్నట్లు వన్ టౌన్ సిఐ భాస్కర్ రెడ్డికి సమాచారం రావడంతో ఆయన ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బందితో కలిసి జూదం ఆడుతున్న ఏడు మందిని వన్ టౌన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి అదుపులోకి తీసుకున్నారు, వారి వద్ద పేకాట ముక్కలు, 51810 రూపాయలు డబ్బులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.



## అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** జనవరి 22వ తేదీన అయోధ్యనందు జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా అయోధ్య నందు పూజించిన అక్షింతలను గురువారం 13వ వార్డులోని శ్రీరాముల పేట మరియు శంకర్రావు వీధి మేదర వీధి నందు ఇంటింటికి వితరణ చేశారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లైవ్ ప్రోగ్రాం నందు చూస్తూ ఈ అక్షింతలను కుటుంబ సభ్యులంతా తలపై చల్లుకోవాలని ఇంటింటికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.వి. జయలక్ష్మి, ఆంజనేయులు, భాస్కర్ రెడ్డి, నరేంద్ర, సుధాకర్, రామకృష్ణ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడాలి : ఇన్సాఫ్ షరీఫ్



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడాలని ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ డిమాండ్ చేశారు. గురువారం ఇన్సాఫ్ ఆధ్వర్యంలో శివాలయం సర్కిల్ లో ఈ విషయమై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. ఆక్రమణదారుల నుండి వక్ఫ్ భూములను కాపాడాలని ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడం లేదన్నారు. మైనారిటీ వ్యక్తి అధికార పార్టీ వ్యక్తి, డిప్యూటీ సీఎం అయి వుండి కూడా ఫలితం శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ సమితి సభ్యులు బాబా, మాలిక్, జబివుల్లా, కరిముల్లా,షేక్షా, షబ్బీర్, రాజ్ కుమార్, మునయ్య, రవి, బాష, నరశింహులు, సాంబ, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కంటే టీడీపీనే ఎక్కువ పెన్షన్లు ఇచ్చింది

### -జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్



**చెన్నూరు మేజర్ న్యూస్:** జగన్ పాలనలో కంటే చంద్రబాబు పాలనలోనే వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు ఎక్కువగా ఇచ్చారని కడప జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు.గురువారం మన్నూర్ అక్బర్ విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలోనే మొదటిగా పెన్షన్లు ప్రారంబానికి శ్రీకారం చుట్టమని గుర్తు చేశారు.విభజన అనంతరం హామీ మేరకు జి.ఓ. నెం.113 ద్వారా వృద్దులకు 1000/- రూ, వికలాంగుల 1500/- రూ ఒకే దఫాలో పెంచామని ఇదే ప్రజల పట్ల తెలుగుదేశం ప్రభుత్వానికి చంద్రబాబు నాయుడుకు ఉన్న చిత్తశుద్ధి అన్నారు.అలాగే మళ్ళీ 2018 డిసెంబర్ లో ఒకే దఫాలో 2000/- వృద్ధాప్య పెన్షన్లు పెంచి జి.ఓ. నెం.13ను విడుదల చేశారని ఆ రోజుటికి రాష్ట్రంలో 54.6 లక్షలు పైన పెన్షన్ లు ఇచ్చారని నెలకు 1107.32 కోట్లు అవసరమని అప్పటి ఉన్నత అధికారులు ఉత్తర్యులు జారీ చేశారని ఇది వాస్తవమని తెలిపారు.టీడీపీ ప్రభుత్వం హయంలోనే ట్రాన్సజెండర్ పెన్షన్లు,గిరిజనుల్లో ఒక తెగకు చిన్న వయస్సులోనే ముసలితనంతో బాధపడుంటే వారికి 50 సంవత్సరాలకే పెన్షన్లు వర్తింపచేశామని గుర్తుచేశారు. మేము పేదవారి పెన్షన్లపైన అపద్దం ఆడాల్సిన అవసరములేదని ఈ ప్రభుత్వంలో ఉమ్మడి రేషన్ కార్డు రావాలన్న,క్రొత్త పెన్షన్ రావాలన్న ప్రజల అవస్థలు పెడుతున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో 12 లక్షలు పెన్షన్లు ఇస్తే చంద్రబాబు ప్రభుత్వంలో పేదలకు 19 లక్షలు పెన్షన్లు ఇచ్చామని వైసీపీ ప్రభుత్వం కంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికంగా 7 లక్షలు పైగా పెన్షన్లు ఇచ్చిన ప్రభుత్వం టీడీపి అధికారంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఇచ్చారని ప్రజలకు వివరించారు.ఈ సమావేశంలో సిటీ టీడీపీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య,బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నాదెండ్ల దస్తగిరి,మైనారిటీ నాయకులు రాజంపేట అబ్దుల్ సలాం,నాగూర్,నజీర్,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎంపీ అభ్యర్థి సుబ్రహ్మణ్యంను కలిసిన మైనార్టీలు

**రాయచోటి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలోని తంబళ్లపల్లి నియోజకవర్గం పెద్దమండెం మండలానికి చెందిన పలువురు మైనార్టీలు తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా విజయానికి తంబళ్లపల్లె ప్రతి మైనార్టీ సోదరుడు ఒక



సైనికుడి లాగ పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలో ని నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ మీ తోడే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నేత ఇర్షాద్ అలీ ఖాన్ తో పాటు పలువురు ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.

## వైసిపి తులసివనం కాదని తెలుసుకున్నందుకు

## ఎమ్మెల్యే మేడాకు ధన్యవాదాలు : మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** వైసిపి తులసివనం కాదని నాలుగున్నర సంవత్సరాల తర్వాత తెలుసుకుని నిధులు లేని కారణంగా రాజంపేటను అనుకున్న స్థాయిలో అభివృద్ధి చేయలేక పోయినందుకు నన్ను క్షమించండి. రాజంపేట నుంచి మంచి అభ్యర్థిని ఎన్నుకొని వచ్చేఎన్నికల్లో రాజంపేట నియోజకవర్గ ప్రజలందరూ ఆలోచించి ఓటువేసి మంచి ముఖ్యమంత్రిని ఎన్నుకోవాలని నిన్న ఒంటిమిట్టలో నిర్వహించిన మీడియా సమావేశంలో చెప్పినందుకు మొదటగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు తెలిపారు. గురువారం నాడు రాజంపేట పట్టణంలోని ఆయన రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి మీరు రాజంపేట నియోజవర్గ ప్రజలకు మంచి సందేశం ఇచ్చారని అయితే అదే నోరుతో రాజంపేటలో ఏ అభ్యర్థిని ఎన్నుకోవాలో ముఖ్యమంత్రిగా ఎవరిని ఎన్నుకోవాలో బహిరంగంగా చెప్పితే చాలా బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అలాకాకుండా తప్పు తెలుసుకొని ద్వంద అర్థాలతో మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించడం భావ్యం కాదన్నారు.మీ ముఖ్యమంత్రి గతంలో రాష్ట్రంలోని అన్ని పార్లమెంటు కేంద్రాలను జిల్లాలుగా చేస్తానని చెప్పి రాజంపేటను జిల్లా చేయకుండా ఉన్నప్పుడు, రాజంపేటకు మెడికల్ కాలేజీ రాకుండా పోయినప్పుడే మీరు తెలుసుకొని మీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాజంపేట ప్రజలు చేసిన ఉద్యమంలో పాల్గొని మద్దతు తెలిపి ఉంటే ప్రజలలో మీపై నమ్మకం పెరిగేది. రాజంపేట జిల్లా చేసి ఉంటే తాను జిల్లా లో హెలికాప్టర్ పెట్టి జిల్లా అంత పూలు చల్లించి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని అభినందిస్తానని ఆరోజే చెప్పానని గుర్తు చేశారు. పదవి వ్యామోహంతో రాజంపేట ప్రజల గోడును పట్టించుకోకుండా ఇటు మెడికల్ కాలేజీ, అటు జిల్లా రానివ్వకుండా మీ ముఖ్యమంత్రికి వత్తాసుపలికి రాజంపేట ప్రజలకు తీరని ద్రోహంచేసి ఇసుక దందాతో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకు పోయేలా చేసి అమాయకులైన 43 మంది ప్రాణాలను బలి కొన్నారని ఆరోపించారు. పైగాఇప్పుడు మీ ముఖ్యమంత్రి నీకు టిక్కెట్టు ఇవ్వలేదనే ఉద్దేశంతో నంగనాచిలా రాజంపేట మంచి అభ్యర్థిని, రాష్ట్రానికి మంచి ముఖ్యమంత్రిని ఎన్నుకోండి అని ద్వంద అర్థాలతో మీడియా సమావేశంలో మాట్లాడి ప్రజలను మభ్యపెట్టడం నీకు ఎంత మాత్రం తగదని విమర్శించారు. అప్పుడు టిడిపి గంజాయివనమనిచెప్పి ఇప్పుడు వైసిపి తులసివనం కాదని ప్రజలను మభ్యపెట్టి మళ్లీ మా పార్టీలోకి వచ్చేందుకు పావులు కదపడం చూస్తుంటే నీకు సిగ్గు ఉందా అని రాజంపేట ప్రాంత ప్రజలు విమర్శిస్తున్నారని తెలిపారు. సరే ఇప్పటికైనా మీరు రాజంపేటకు చేసిన ద్రోహాన్ని ఒప్పుకుంటూ మీడియా సమావేశంలో చెప్పారని దానికి సంతోషం అన్నారు. అయితే మా పార్టీ అది నాయకుడు క్షమించి వారు మిమ్మల్ని ఆహ్వానిస్తే తమకు ఇబ్బంది ఏమీ లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పాల్గొన్నారు.

## పూర్వ వైభవమే టిడిపి లక్ష్యం : దాసిరిపల్లి జయచంద్రారెడ్డి



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలోని పలు పంచాయతీలలో గురువారం టిడిపి నాయకుడు దాసిరిపల్లి జయచంద్ర రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, కార్యదర్శి లోకేష్ ఆదేశాల మేరకు తంబళ్లపల్లె నియోజకవర్గం లో టీడీపీ పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు అయన ధీమాతో తెలిపారు. ఓ ప్రణాళికాబద్ధంగా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తో ఆత్మీయ కలయికతో వారిని అక్కున చేర్చుకుని భవిష్యత్తు కోసం కలసి రావాలని కోరుతూ మరోవైపు ప్రజలతో మమేకమై మన బిడ్డల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీని ఆదరించాలని విన్నవిస్తూ తన ప్రచార విజయభేరిని కొనసాగించాడు. ఉదయం కోసువారిపల్లె పంచాయతీ కొప్పలవారిపల్లెలో టిడిపి సీనియర్ నాయకుడు ఉప్పుతోళ్ల శివ రామన్న గృహంలో జనసేన మండల ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, టిడిపి గ్రామ అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, జి కృష్ణమూర్తి, డి రమణ రెడ్డి, అనిగానిపల్లి ఆనంద రెడ్డి, మాజీ సర్పంచ్ మాధవరెడ్డిలతో ఆత్మీయ పలకరింపు తో పాటు తెలుగుదేశం పార్టీ పునర్జీవం కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు. అనంతరం తంబళ్లపల్లె నియోజకవర్గం కేంద్రంలో మాజీ మల్లయ్య కొండ చైర్మన్ గంగుల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, జనసేన మండల కన్వీనర్ రాజారెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలకు అండగా నేనుంటానని ధైర్యం నూరి పోసి హామీ ఇచ్చారు. ఆయన తంబళ్లపల్లె-మదనపల్లి ప్రధాన రహదారిలో తమ సమస్యల పరిష్కారానికి రోడ్డుపై బైఠాయించిన అంగన్వాడీలకు ఆయన సంఘీభావం తెలిపి వారికి మద్దతుగా బైఠాయించారు. ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో అంగన్వాడీల సమస్యలు తీరాయని నేటి ఈ బాదుడు ప్రభుత్వం పాలనలో వారికి ఇచ్చే చాలీచాలని జీతాలు ఏ మూలకు సరిపోవని వారి న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కార్యకర్తల యూనియన్ నాయకు రాళ్లు తమకు మద్దతు తెలిపిన జయచంద్ర రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వం దిగి రాకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీకి చుక్కలు చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంత్రి గిరిధర్ రెడ్డి, మార్కిరి ఆంజనేయ రెడ్డి, మస్తాన్ రెడ్డి, రంగారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, భాస్కర్, ఫజ్జులల్లా, జనసేన నాయకుడు నరేందర్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.ఆయన వెంట మంత్రి గిరిధర్ రెడ్డి, మార్కిరి ఆంజనేయ రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, ఉలవలపల్లి రంగారెడ్డి, బయ్యప్ప గారి పల్లి విశ్వనాథరెడ్డి, మగ్గాల భాస్కర్, మైనార్టీ నాయకుడు ఫజులుల్లా, ఏ అమర్నాథ్ రెడ్డి, టిడిపి వీరాభిమాని బురకాయలకోట రిజ్వాన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే పార్టీ వైసీపీ: ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:**నిష్పక్షపాతముగా, లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే పార్టీ వైసీపీ నే అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన 3000 రూపాయలకు పెంచిన ఫింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేదలకు మేలు చేయడమే తమ పార్టీ ధ్యేయమన్నారు. పెంచిన ఫింఛన్ల వలన లబ్ధిదారులకు ఆసరా మరింత రెట్టింపు అవుతుందని, వృద్ధులకు చిన్నా చితకా ఖర్చులకు, వైద్య అవసరాలకు, వితంతువుల, దివ్యాంగుల జీవనానికి కొంతమేర సహాయపడుతుందని వివరించారు. రానున్న కాలంలో ఈ ఫింఛన్లు 5000 వరకు పెంచాలని ఆకాంక్షించారు. వైసీపీ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు పెంచిన ఫింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు నూక నాగేంద్ర, కమాల్ బాషా, వరికూటి ఓబుల్ రెడ్డి, కో ఆప్షన్ మల్లికార్జున యాదవ్, వైఎస్ఆర్సిపి నాయకులు మహిళ నాయకురాలు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# జగన్ పాలన జనరంజక పాలన...

## మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివరెడ్డి, జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,ఎంపీపీ చల్ల గంగాదేవి వెంకట నారాయణ



**వేముల మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన జన రంజక పాలన అని మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివరెడ్డి, జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగా దేవి వెంకట నారాయణ పేర్కొన్నారు. గురువారం ఉదయం వేముల మండలం లోని స్థానిక వేముల లోని వెలుగు కార్యలయం నందు ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డి అధ్వర్యంలో అవ్వా తాతలు, అక్కాచెల్లెళ్లకు ప్రేమతో జగనన్న ప్రభుత్వం పెంచి ఇస్తున్న వైఎస్సార్ పెన్షన్ కానుక 3000 రూపాయలను మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివరెడ్డి, జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగా దేవి వెంకట నారాయణ ప్రారం భించారు. అలాగే మండల వ్యాప్తంగా కొత్తగా 144 మంది లబ్ధిదారులకు పెన్షన్ లు మంజూరు కావడంతో,లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ నీ మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివరెడ్డి, జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగా దేవి వెం కట నారాయణలుపంపిణీ చేశారు. ఈ సంద ర్భంగామండలకన్వీనర్ నాగెళ్ల సాంబశివరెడ్డి, జెడ్పీటీసీకోకటం వెంకట బయపు రెడ్డి,వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగా దేవి వెంకట నారాయణ మాట్లా డుతూముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి జనరంజక పాలన అందిస్తు న్నారని , వైయస్సార్ పెన్షన్ కానుక,పెన్షన్లపెంపుద్వారా మండల వ్యాప్తం గా అవ్వ తాత లు వితంతువులు ఒంటరి మహిళలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని, వారు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచుకుంటూ పోతు నేడు 3000 రూపాయలు అందిస్తున్నారు అని, మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి నెరవేరుస్తూ రాజన్న పాలనను గుర్తు చేస్తున్నారు అని , తండ్రికి తగ్గ తనయుడిగా అనేక సంక్షేమ పథకాలు సృష్టించి,బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి అన్నారు.ప్రతి ఒక్కరూ మరోసారి ఓటు వేసి జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి గా అవినాష్ రెడ్డినీ ఎంపీగా అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అంతక ముందు వైఎస్సార్ పెన్షన్ కానుక పోస్టర్లను వారు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీనరసింహారెడ్డి,ఎంపీటీసీ లు రామచంద్ర రెడ్డి, సర్పంచ్ లు గంగరాజు, అర్జున్,నగప్పా, నారాయణ స్వామి,వెంకట రమి రెడ్డీ, కోఆప్షన్ మేంబర్ మండి మా పీర, ఉన్నారు



# అవ్వ ,తాతల సంతోషమే జగనన్న లక్ష్యం : ఎమ్మెల్యే మేడా



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట మున్సిపల్ కార్యాలయం నందు నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమం పెంచిన వైయస్సార్ పెన్షన్ కానుకను రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ఆకేపాటిఅమర్నాథ్ రెడ్డి ,రాజంపేట మున్సి పల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి లబ్ధిదారు లకు పం పిణీ చేశారు.ఈ సందర్భంగా రాజం పేట శాసన సభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అవ్వ , తాతల వికలాంగుల , వితంతువుల సంతోషమైన జీవితం గడపడమే లక్ష్యంగా వారి జీవన ప్రమాణంలో మార్పు తీసుకువచ్చే విధంగా వైయస్సార్ పెన్షన్ కానుకను అందచేయడం జరుగుతున్నదన్నారు. తాను చేపట్టినటువంటి ప్రతి అంశాన్ని ఆచరణలోకి తీసుకువచ్చి గ్రామ , వార్డు సచివాలయాల ద్వారా వాలంటీర్ల ద్వారా లబ్ధిదారులు ఇంటి వద్దకే చేర్చడం జరుగుతుంద న్నారు. నేడు ఇచ్చిన మాట ప్రకారం రూ. 3000 రూపాయలకు పెన్షన్ కానుకను రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తునపంపిణీచేయడం జరుగుతున్నద న్నారు. ప్రతినెల 1వ తేదీ సూర్యోదయం కంటే మునుపు వాలంటీర్ ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందజేస్తున్నారని, గతంలో ఇటువంటి పరిస్థితి ఎన్నడూ లేదన్నారు. ఇచ్చిన హామీలను ఎక్కడా కూడా వివక్షత చూపకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ ఫలాలు అందజేయడం జరిగింద న్నారు. కేవలం సంక్షేమమే కాకుండా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి సౌకర్యం కల్పించామ న్నారు. ఈ విధమైనపాలనఅందజేస్తున్నజగనన్నకు ప్రజల ందరి తరపున ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ వైస్ చైర్మన్లు, రాజంపేట వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు , మున్సిపల్ సంబంధిత అధికారులు వైఎస్ఆర్ సీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# పింఛన్దారులకు నూతన సంవత్సర కానుక

## - పింఛన్ పెంపు పెద్ద పండుగ - ప్రతి నెల పెన్షన్ 3000 - ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి



**యర్రగుంట్ల మేజర్న్యూస్ :** 2024 నూతన సంవత్సరంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పింఛన్దారులకు కొత్త సంవత్సర కానుకగా 3000 రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందని నియోజకవర్గ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం నగరంలోని మార్కెట్ యార్డ్ నందు గల మున్సిపల్ ఆవరణంలో పగడాల జగన్నాథ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పెన్షన్ల పంపిణీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ సుదీర్ రెడ్డి అవ్వ తాతలకు, నూతన పింఛన్లకు 3000 రూపాయలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వసనీయతకు అర్థం చెబుతూ మానవత్వానికి ప్రతిరూపంగా పెన్షన్ క్రమంగా 3000 వరకు పెంచుకుంటూ పోతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ఆయన కొనియాడారు. అవ్వ తాతలు అక్క చెల్లెలు అన్నదమ్ములకు బాసటగా ప్రేమతో జగనన్న ప్రభుత్వం మరింత పెంచి ఇస్తున్న వైయస్సార్ పెన్షన్ కానుక ఇకపై ప్రతినెల 3000 రూపాయలు అందుతుందన్నారు. ఆధారం లేని అవ్వ తాతలకు, వితంతు, ఒంటరి మహి ళలకు,చేనేత కల్లుగీతా కార్మికులకు, మచ్చ చర్మకారులకు అన్ని తానై అండగా నిలుస్తూ వారి ఆత్మ గౌరవాన్ని మరింత పెంచిన మహోన్నత వ్యక్తి జగనన్న అన్నారు. ప్రతినెల 1వ తేది వచ్చేసరికి మీ ఇంటి ముందు నిలబడి తలుపులు తట్టి మీకు పింఛన్ ఇచ్చేది వాలంటరీ రూపంలో ఉన్న జగనన్నే ఇస్తున్నారన్నారు. ఇది సంక్రాంతికి జగనన్న వారికి తెచ్చిన పెద్ద పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, జెడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య, ఎంపీపీ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, కౌన్సిలర్లు అలీ, ఎరికల్ రెడ్డి, నాగిరెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు,మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, సచి వాలయంలో కార్యదర్శులు సిబ్బంది, వార్డు, గ్రామ వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.



# కందిలో సమగ్ర యాజమాన్యంతో అధిక దిగుబడులు



**లక్కిరెడ్డిపల్లి మేజర్న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి మండలం పరిధిలోని దిన్నెపాడు గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు ద్వారా జాతీయ ఆహార భద్రత మిషన్లోభాగంగాపొలంబడి కార్యక్రమంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఏ వీరయ్య, లక్కిరెడ్డిపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు జయరాణి లు ముఖ్య అతిథిగా పాల్గొని 20 మంది రైతులను ఎన్నిక చేసి వారికి కందిలో ఎల్ఆర్జి 105 విత్తన రకముతో పాటు కీలక ఉపకరణాలను,సమగ్ర యాజమాన్య పద్ధ తులపై శిక్షణా కార్యక్రమాలను మరియు నిర్దిష్ట సమయంలో క్షేత్ర సందర్శనలు సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ ఆర్ జి 105 రకం విత్తనము ఎండు తెగులును మరియు వెర్రి తెగులు తట్టుకునే సామర్థ్యం కలిగి ఉందన్నారు.కంది పంటను అపరాలు, వేరుశెనగ చిరుధాన్య పంటలో అంతర పంటగా వేసుకోవడంతోపాటు విత్తనం నుండి పంట కోత వరకు సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించడం వలన అధిక దిగుబడిపొందవచ్చునని తెలిపారు.కందినిప్రధానపంటగా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని అలాగే అధిక దిగుబడులు పొందడానికి కొత్త రకాలను సాగు చేస్తూ సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. కందిలో లోతు దుక్కులు చేసుకోవడం వలన లోపల ఉండేగట్టిపొరలుచేదించబడి నీరు భూమి లోపల ఇంకడం వలన పోషకాలను మరియు తేమను పంటకు అందించబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తస్వామిచైతన్య, పవన్ కుమార్ బీటీఎం రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం...



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి

**పెద్దమండ్యం, మేజర్న్యూస్ :** పెద్దమండ్యం మండల పరిషత్ కార్యాల యంలో గురువారం నూతనంగా 3000రూ మంజూరైన పింఛన్లను తంబళ్ల పల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి చేతులు మీదుగా అందచేశారు. మండలంలో ఇంతవరకు పెన్షన్లకు నోచుకోని వికలాంగులు వితంతువులు వృద్దులు తదితరులకు నూతనంగా పింఛన్లు మంజూరు కావడంతో వాటిని ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో నూతనంగా వివిధ రకాలైన 38 పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు.వీటికి రూ. ఒక లక్ష 14 వేలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణ చంద్రిక, సింగల్ విండో చైర్మన్ సుధాహార్ రెడ్డి, సచివాలయం సిబ్బంది, వైఎస్ఆర్సిపి నాయకులు ,ఎంపీడీవో కార్యాలయ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**మైదుకూరు మేజర్న్యూస్ :** మైదుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తు ఉత్తమ ఉపాధ్యాయులుగా, క్రీడా ఉపా ధ్యాయనిగా, సాహితీ వేత్తగా, ఉపాధ్యాయ సంఘ నేతలు గా గుర్తింపు పొంది, పురస్కా రాలు అందుకున్న 5 మంది. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు గురువారం పాఠశాలలో ఘన సన్మానం జరిగింది. ప్రధానపాధ్యాయురాలు ఎం. రమాదేవి ఆవ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమా ము లో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ ఆవార్డు గ్రహీత లైన ఆవుల శ్రీనివాసులు, ఎం. మునెయ్య, . యోగి వేమన విశ్వవిద్యాలయంలో తన సాహిత్యం పరిశో ధనాంశంగా ఎంపిక కాబడిన రచయిత తప్పా ఓ బుల్ రెడ్డి జిల్లా ఆర్థిక కార్యదర్శిగా ఎంపికైన గోశెట్టి రామమోహన్న్, క్రీడా రంగంలో పాఠశాల విద్యార్థుల ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎంపిక చేయడానికి కృషి చేసిన వి. చంద్రావతి లను ఈ సందర్భంగా దుశ్శాలువలతో పూల మాలలతో ఘనంగా 'సన్మానించారు కార్యక్రమంలో కె. ఆనందరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయలు, పాల్గొన్నారు



## ఆడుదాం-ఆంధ్ర.. పేద క్రీడాకారులతో ఆటాలా

– బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్



**వేంపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా పోటీల నిర్వహణలో పేద క్రీడాకారులతో ఆటాలా! అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక జడ్పీ క్రీడా మైదానంలో బిజెపి నేతలతో కలిసి ఎంపిడిఓ దివిజ సంపతికి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందన్నారు. అయితే అధికారులు మాత్రం వాలంటీర్లతో పోటీలు ఆడించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారులే పరిక్ష పెట్టి, వారే వ్రాసి, మార్కులు సాధించి, వారే బహుమతులు సాధించినట్లు మండిపడ్డారు. ఇప్పటికైనా పేద క్రీడాకారులను గుర్తించి వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మా, మండలాధ్యక్షుడు ఎన్.సునీల్, ఎం.ప్రసాద్ రెడ్డి,డి.సుమన్,చరణ్, మహేష్, రమేష్ తదితర బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్‌కు విశేష స్పందన...



కార్డులు పంపిణీ చేస్తున్న బిజెపి నాయకులు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు మండలంలో చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఎల్లారెడ్డి ,బిజెపి మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జి మాచనూరు సుబ్బారాయుడు పేర్కొన్నారు. గురువారం దువ్వూరు మండలం లోని ఎర్రబల్లె , పెద్ద జొన్నవరం గ్రామాలలో వికసిత్ భారత్, సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ఉన్నది ఉన్నట్లుగా చెప్పినందుకు ప్రజలు అభినందించారు. సెంట్రల్ గవర్నమెంట్ మోడీ నాయకత్వంలో ఇన్ని పథకాలు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. నిజం మాకు మీ మాటల్లో ఇప్పుడు తెలిసిందని ప్రజలు అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటిఎల్లారెడ్డి, మైదుకూరునియోజకవర్గంఇన్చార్జి మాచనూరు సుబ్బరా యుడు, ఎంపిడిఓ జగదీశ్వర్ రెడ్డి, ఎపిఓ వసంతకుమార్, ఈవోపిఆర్డీ శివ ప్రసాద్, మైదుకూరు మండల అధ్యక్షుడు రామకృష్ణ, ఖాజీపేట మండల అధ్యక్షుడు పోతుల అజయ్ కుమార్ , బిజెపి కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ, వెలుగు సిసిలు, బిజెపి కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

## పులివెందులలో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ వేలూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బుధవారం సంబరాలు చేసుకున్నారు. వైయస్ షర్మిల ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పులివెందులలో ఆమెను ఆహ్వానిస్తూ పెద్ద ఎత్తున బాణసంచా పేల్చారు. ఈ సందర్భంగా వేలూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వైయస్‌షర్మిలరాకనుప్రతి కార్యకర్త ఆనందంతో ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజులలో పులివెందుల కాంగ్రెస్ లోను మంచి మార్పులు చోటు చేసుకుంటాయని కాంగ్రెస్ పూర్వ వైభవం దిశగా దూసుకు వెళ్లడం ఖాయమన్నారు. ఇప్పటికే కొన్ని పార్టీలలోని నాయకులు తమతో టచ్ లో ఉన్నారని, త్వరలో వారందరూ కాంగ్రెస్ పార్టీలో చేరుతారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్లిన ప్రతి ఒక్కరు మళ్ళీ తిరిగి కాంగ్రెస్ లోకి రావలసిందిగా ఆహ్వానిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పులివెందుల పట్టణ అధ్యక్షుడు అంబకపల్లి శ్రీకాంత్, పులివెందుల మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్, తొండూరు మండల అధ్యక్షుడు మధు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో 3000 రూపాయలు పెన్షన్ పంపిణీ

### ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మండల కేంద్రంలో వైయస్సార్ పెన్షన్ కానుక పెంపులో భాగముగా మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కొత్తగా మంజూరు అయిన పెన్షనదారులు పాత పెన్షనదారులతో కలసి ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి వారి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. అనంతరం సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్నపూస రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు ముఖ్యమంత్రి పాదయాత్రలో భాగముగా ఎన్నికల హామీలో ఒకటి అయిన పెన్షన్ 3000 వరకు 4దాపాలుగా పెంచుతాము అని చెప్పడం జరిగింది. అవ్వ తాతలకి ఇచ్చిన మాట ప్రకారం 3000 రూపాయలు పెంచి హామీని నెరవేర్చడం జరిగింది.గత ప్రభుత్వం అవ్వ తాతలు పెన్షన్ తీసుకోవాలి అంటే గ్రామపంచాయతీ కార్యాలయాల వద్దకి తెల్లవారు జామున వెళ్లి ఇబ్బంది పడేవారు. మన జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత వాలంటీర్స్ వ్యవస్థ ని తీసుకొచ్చి అవ్వ తాతలు ఇబ్బంది పడొద్దు అని వాలంటీర్స్ లని తెల్లవారుక ముందే అవ్వ తాతల నిద్రలేవక ముందే అవ్వ తాతల పెన్షన్ ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం లో ,అవ్వ తాతల పెన్షన్ వయస్సు 65 సంవత్సరాలు ప్రామాణికం మరియు భూమి 5 ఎకరాలు ఉంటేనే రైతులకు పెన్షన్ మంజూరు అయ్యేవి అవి కూడా జన్మభూమి కమిటీ ల ద్వారా మంజూరు చేసేవారు జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత పెన్షన్ వయసు 65 సంవత్సరాల నుండి వయస్సు 60 సంవత్సరాలకే తగ్గించారు అదేవిధముగా రైతులకు 5 ఎకరాల నుండి 10ఎకరాలవరకు పెంచి రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందికి అండగా నిలిచాడు, అలాగే మన జగన్న కులమతాలకి అతీతంగా రాజకీయాలకి అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందచేస్తున్నారు గత ప్రభుత్వం కాలం లో మన సింహాద్రిపురం గ్రామ పంచాయతీ 5 సంవత్సరాల కాలంలో 160 పెన్షన్ మాత్రమే మంజూరు అయ్యాయి మన జగనన్న ప్రభుత్వం వచ్చిన 4సంవత్సరాల 7 నెలల కాలంలో మన సింహాద్రిపురం గ్రామ పంచాయతీ కి 410పెన్షన్ మంజూరు చేసారు. అలాగే మన ప్రాంతాభివృద్ధి కోసరం కృషి చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. యస్ జగన్ మోహన్ రెడ్డి వారికి , గౌరవ కడప పార్లమెంట్ సభ్యులు శ్రీ వై. యస్. అవినాష్ రెడ్డి వారిని మనమంతా బాసటగా నిలబడాలని చెప్పడంజరిగినది. ఈకార్యక్రమంలో సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్నపూస రామమోహన్ రెడ్డి, సింహాద్రిపురం మండల వైస్ ఎంపీపీ డి. శ్రీకాంత్ రెడ్డి, మండల ఎంపీపీ వైయస్సార్సీపి సీనియర్ నాయకులు బి యన్ బ్రహ్మానంద రెడ్డి సర్పంచ్‌పిరామమోహన్ , ఎంపీటీసీ ముల్ల జాఫర్, కో–ఆపక్షన్‌నెంబర్‌నజీర్,ఎంపీడీఓ జి. కృష్ణమూర్తి, వెలుగు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి,సచివాలయ సిబ్బంది లబ్ది దారులు ప్రజలు పాల్గొన్నారు

# అసాంఘిక కార్యక్రమాలు చేస్తూ తమపై విమర్శలా

– మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** అసాంఘిక కార్యక్రమాలు ఎమ్మెల్యే చేస్తూ తమ కుటుంబంపై విమర్శలు చేయడం సరికాదని మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తాను కానీ తన కుటుంబ సభ్యులు ఒక్క అవినీతి చేసినట్లు నిరూపంచినా రాజకీయాలు మానుకుంటానని స్పష్టం చేశారు. కామనురు గ్రామంలోని కుందు నదిలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నామని ఎమ్మెల్యే రాచమల్లు అవాస్తవాలు చేబుతున్నారన్నారు. కుందూ నదిలో ఇసుక రవాణా చేస్తున్న వాహనాల వద్ద గ్రామ కమిటీ వారు 300 రూపాయలు వసూలు చేస్తారని తెలిపారు. 70 ఏళ్ల వయసున్న తన తమ్ముడు రాఘవ రెడ్డిని ఎమ్మెల్యే రాచమల్లు అమర్యాదగా మాట్లాడటం సభ్యత కాదన్నారు. తమది భూస్వామి కుటుంబం అని, ఎమ్మెల్యే లాగా అవినీతి తో సంపాదించలేదన్నారు. రెండు సార్లు గెలిపించిన ప్రజలను కూడా ఎమ్మెల్యే రాచమల్లు కు విలువ లేదన్నారు.

# ప్రజా వ్యతిరేక భూ హక్కు చట్టం - 2022 వెంటనే రద్దు చేయాలి

– సీనియర్ న్యాయవాది మురళీధర్ రెడ్డి



గాంధీ విగ్రహం దగ్గర మాట్లాడుతున్న సీనియర్ న్యాయవాది మురళీధర్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** వైసిపి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన ప్రజా వ్యతిరేక భూ హక్కు చట్టం –2022 ను వెంటనే రద్దు చేయాలని జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కమలాపురం, మైదుకూరు కోర్టుల బార్ అసోసియేషన్ న్యాయవాదులు దాదాపు 500 మంది డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నుంచి 4 న్యాయస్థానాలకు చెందినబార్ అసోసియేషన్ సభ్యులు, 500 మంది న్యాయవాదులతో కలిసి పట్టణంలోని పురవీధులగుండా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా జమ్మలమడుగు పాత బస్టాండ్ లోని మహాత్మా గాంధీ సర్కిల్లో న్యాయవాదులంతా ప్రజా వ్యతిరేక భూహక్కు చట్టానికి విరుద్ధంగా మానవహారం నిర్వహించి ర్యాలీ నిర్వహించారు అనంతరం వ్యతిరేక చట్టం అమలు వల్ల ప్రజలకు రైతులకు జరిగే నష్టంపై ఆయా బార అసోసియేషన్‌అధ్యక్షులుసీనియర్‌న్యాయవాదులు క్లుప్తంగా వివరించారు అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి భూ వ్యతిరేక చట్టం రద్దు చేయాలని ఇచ్చారు. కొత్తగా వచ్చినటువంటి ప్రజా వ్యతిరేక చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆ చట్టం వలన ప్రజల అనుమతి లేకుండానే ఒకరి పొలం ఇంకొకరికి మార్చడం మరియు సివిల్ కోర్టుకు అధికారం లేకుండా కేవలం రెవెన్యూ అధికారికి మాత్రమేహక్కులుఉండేవిధంగా చట్టాన్ని రూపకల్పన చేశారని తెలిపారు. ఈ చట్టం ప్రజలకు అవగాహన కల్పించేందుకు బార్ అసోసియేషన్ న్యాయవాద బృందం ర్యాలీ చేసి చట్టాన్ని ఉప సంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఈ ర్యాలీ ఆర్డీవో కార్యాలయానికి చేరుకుంది అధ్యక్షులు న్యాయవాదులు అందరూ కలిసి ప్రజావ్యతిరేక భూ హక్కుల చట్టం వెంటనే రద్దు చేసేలా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆర్డీవో శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోసీనియర్ న్యాయవాదులు మురళీధర్ రెడ్డి, గౌర్రె శ్రీనివాసులు, లక్ష్మీ ప్రసన్న, ఈవి సుధాకర్‌రెడ్డి,నారాయణరెడ్డి,సెక్రెటరీ రామమోహన్, మక్బూల్ భాష, చంద్రశేఖర్ రెడ్డి, మునిసుబ్బారెడ్డి, నాగార్జున రెడ్డి, సూర్య పెద్దిరాజు, కొత్త మాస్ భాస్కర్ బాబు, జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులోని న్యాయవాదులు పాల్గొన్నారు.




కోర్టు దగ్గర నుండి ర్యాలీగా వస్తున్న న్యాయవాదులు



# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

– టిడిపి ఇన్చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేతచంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధిచెందుతుందనిమైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మండల టీడీపి కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పుట్టా సుధాకర్ యాదవ్ హాజరయ్యారు. ఆ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలుగుదేశంపార్టీ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో చాలా వెనుకడిఉన్నదని దీని కంతటికీ కారణం వైసీపీ ప్రభుత్వం అవలంభించే విధానాలేఆని దుయ్య బట్టారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు పెరిగిపో యాయని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం వారి అభివద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశామని, కానీ ప్రస్తుతం ఉన్న వైసీపీ ప్రభుత్వం వాటన్నిటినీ రద్దుచేసిందనితెలిపారు. ఈ ప్రభుత్వం ఒక పక్క విద్యుత్‌చార్జీలను పెంచుతూ, మరొకపక్క నిత్యావసరాల ధరలను పెరగడం వల్ల సాధారణ ప్రజలు తీవ్రఇబ్బందు లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలుగదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు ఏడాదికి ఒక్కొక్కరికి రూ.20 వేలు, మహిళలకుసంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా అందించడంతోపాటునెలకురూ. 1500 కుటుంబంలోని ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు నిరుద్యోగులు నెలకు రూ.3 వేలు అందివ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణ రెడ్డి, నియోజక వర్గ తెలుగుదేశం రైతు విభాగం అధ్యక్షులుకారపురెడ్డిసంజీవరెడ్డి, తెలుగుయువత జిల్లాఉపాధ్యక్షులుతోట శెసయ్య, టీడీపి నాయకులు బోధనపు శివకుమార్, వెంక టేశ్వర్లు,కుప్పన్నగారి రామాంజనేయులరెడ్డి,తాహర్ హుస్సేన్,గంగిరెడ్డి గారి బాస్కర్ రెడ్డి,బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ అధ్యాపకురాలికి నివాళులు



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉర్దూగెస్ట్అధ్యాపకురాలికిప్రిన్సిపాల్‌డాక్టర్‌సి.యోగాంజనేయులు, అధ్యాపకులు నివాళులర్పించారు. గురువారం ఆ కళాశాల ప్రాంగణంలో ఆమె చిత్రపటానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత రెండేళ్లుగా కళాశాల నందు ఉర్దూ అధ్యాపకురాలికిపనిచేస్తున్నఆస్మాసిద్ధికాఎంతోఉత్సాహంతో, విద్యార్థులతో కలిసి మెలిసి ఉండేదని, అలాంటి యువ మేధావి అర్ధాంతరంగా తనువు చాలించడం దురదృష్టకరమన్నారు. బుధవారం ఉదయం ఆమె పండంటి బిడ్డకుజన్మనిచ్చిందని,బిడ్డతో పాటు ప్రాణాలు కోల్పోయారని, చాలా బాధాకర విషయమని ఉమెన్ సాధికార కన్వీనర్ డాక్టర్ నాగలక్ష్మిదేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 75 వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరిక

జగన్ రెడ్డి పరిపాలనలో విఫలమయ్యారు– టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోనిపెద్దముడియం మండలం జె. కొట్టాల పల్లె గ్రామంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో 75 కుటుంబాల వైసీపీ నాయకులకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు యనమల కృష్ణారెడ్డి, గడ్డం శేఖర్ రెడ్డి, సగిలి రఘునాథ రెడ్డి విజయ రాంరెడ్డి భాష, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, భాస్కర్ రెడ్డి, పరమేశ్వర రెడ్డి, భుచి రెడ్డి, రవి, రామచంద్రుడు, సునిల్ నాగేంద్ర, నాగరాజు, నాగమయ్య, శివ కేశవ రెడ్డి, పెద్ద మాబు,వెంకట రమణ, కాళావతి, దానము, వెంకటేశ్వర్లు, బాషా, రాముడు, షుకుర్ ,పుల్లారెడ్డి, తులసిరెడ్డి, తదితర కుటుంబాలను పార్టీలోకి ఆహ్వానించారు. మొదట గ్రామంలోకి రాగానే గ్రామస్తులు పూలదండలతో పూలతో స్వాగతం పలికారు అనంతరం ఈ సందర్భంగా భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి విఫలమయ్యారని ఆయన పిచ్చి తుగ్లక్ పాలనతో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధం అయ్యారన్నారు.,వైసీపీ నాయకులు మునిగిపోయే నావలో కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపే తెలుగుదేశం పార్టీ విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడుగారి వైపు చూస్తున్నారు.రానున్న రోజుల్లో వైసీపీ పూర్తిగా ఖాళీ అవుతుందని ఆయన జోస్యం చెప్పారు.ప్రజలందరూ ఈ సైకో పాలన నుండి విముక్తి పొందటానికి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా చంద్రబాబు ని ముఖ్యమంత్రిగా గెలిపించాలని అప్పుడే రాష్ట్రంతో పాటు మన నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్సీ శివనాథ్ రెడ్డి, చంద్రమౌళి రెడ్డి, శివా రెడ్డి, మస్తాన్, పేతురు, వంగళ బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రామసుబ్బా రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ముద్దాయి అరెస్ట్



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మండలం, జంగంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన లింగాదారి అరుణ, భర్త: సైమన్ ఇంటిలో బంగారు దొంగతనం జరిగినదని ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, కేసు తదుపరి చర్య నిమిత్తం సింహాద్రిపురం మండలం, సుంకేసుల బస్సు స్టాప్ వద్ద అనుమానాస్పదంగా వున్న ఒక వ్యక్తిని పట్టుకొనగా అతని వద్ద ఒక బంగారు చైను, ఒక జత కమ్మలు, ఒక ఉంగరం కలిపి మొత్తం సుమారు 26.5 గ్రాముల బంగారు(విలువ 1,50,000/–) వుండినది. ముద్దాయి బంగారుని జంగమరెడ్డిపల్లె గ్రామంలోని తన బందువుల ఇంటిలో దొంగలించినట్లు తెలపడంతో అతనిని మరియు సదరు బంగారాన్ని స్వాదీనంలోకి తీసుకోనడమైనది. కావున సింహాద్రిపురం మండలలోని ప్రజలకి తెలిజేయడం ఏమనగా దొంగలించిన వ్యక్తి ముందు రోజు బందువుల ఇంటికి వెళ్లి మీరు కొత్తగా బంగారు తెచ్చినారు కదా చూపించండి అని అడుగగా వారు బంగారు ఎక్కడ వుందో చూపించినారు కావున సింహాద్రిపురం మండలం ప్రజలు మీ యొక్క విలివైన ఆభరణాలు, సొత్తులను జాగ్రత్తగా దాచుకొని, అప్రమత్తంగా వుండాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వై.ఎస్.షర్మిల చేరిక కాంగ్రెస్ పార్టీకి అదనపు బలం

– మదనపల్లె నియోజకవర్గం నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయవై.ఎస్.రాజశేఖర్‌రెడ్డికుమార్తె వై.ఎస్.షర్మిల చేరిక కాంగ్రెస్ పార్టీకి అదనపు బలమని మదనపల్లె నియోజకవర్గం నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ కితాబునిచ్చారు.ఇందులో భాగంగా గురువారం ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తకు మిఠాయిలు పంచిపెట్టి కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూకాంగ్రెస్‌పార్టీలో గర్వించదగ్గ నాయకుడు స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఆయన రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న వై.ఎస్.షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభసూచకమన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి అన్నీ మంచి శకునాలే జరుగుతున్నాయని, వచ్చే ఏడాది జరిగే దేశ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలోమదనపల్లి మండల రూరల్‌అధ్యక్షులువై.సురేంద్రరెడ్డి, మదన పల్లిటౌన్ మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ, మహబూబ్ పీర్,షేక్ అన్వర్,సమీర్, వై.రవి, పాలెటి,రమణ, షేక్‌సయ్యద్,బయ్యారెడ్డి,అర్భాజ్,అమీర్ జాన్, వెంకటరమణ భానుప్రకాష్ పాల్గొన్నారు.

# అంజన్నను దర్శించుకున్న పార్లమెంట్ సభ్యులు బ్రహ్మానంద రెడ్డి

**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** చక్రాయపేట మండలంశ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రములో గురువారంనంద్యాల పార్లమెంటు సభ్యులుపోచబ్రంహానందరెడ్డిస్వామివారినిదర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించిన పిమ్మట తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం అందించి శేష వస్త్రంతోవేదఆశీర్వచనం చేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు



# జయహో బిసి కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ యనమల సుధాకర్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** మంగళగిరిలోని తెలుగుదేశం కార్యాల యంలో గురువారం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగినజయహోబీసీకార్యక్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లెలులింగారెడ్డితోపోరుమామిళ్లమేజర్‌గ్రామపంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్‌నాయుడు,టిడిపిబీసీసెల్‌రాష్ట్రఅధికారప్రతినిధి కొలవలి వేణుగోపాల్, సీనియర్ టిడిపిబీసీ నాయకులు గోవిందపల్లి కృష్ణయ్య,కడప పార్లమెంటు రజక సాధికారిక కమిటీ కన్వీనర్ గోవిందపల్లి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# వృద్ధులకు, విద్యార్థులు దుప్పట్లు పంపిణీ



**వేంపల్లె మేజర్‌న్యూస్:** అనాధవృద్ధులకు స్థానిక వికాస్ స్కూల్ విద్యార్థులు దుప్పట్లు పంపిణీ చేసినట్లు కరస్పాండెంట్ రఫీయా తెలిపారు. గురువారం పట్టణంలోనిరాజీవ్‌నగర్‌కాలనీలోఉన్న మధర్ థెరిస్సా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విధ్యార్థి దశ నుంచే సేవ గుణాన్ని కలిగి అనాధ వృద్ధులకు చేయూత అందించడం సంతోషకరమైన విషయమన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని,సేవాభావం కలిగి సమాజంలోని నిరాశ్రయుల పట్ల సద్భావనతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాషా, ఆబిదా, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీపై ప్రావీణ్యాన్ని సంపాదించాలి

## సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించిన డాక్టర్ వి సలీం భాష




**కడప మేజర్‌న్యూస్ :** విద్యార్థినిలు ఫోటోగ్రఫీపై మంచి ప్రావీణ్యాన్ని పెంపొందించుకోవాలని అందుకు అనుగుణంగా కోటిరెడ్డి మహిళా కళాశాలలో సర్టిఫికెట్ కోర్సును ప్రారంభిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం భాషా తెలిపారు గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో ఫోటోగ్రఫీ ఫోటో షూట్ చాలా ప్రాముఖ్యత ఉందని ఈ కోర్సులో శిక్షణ పొందడం వల్ల విద్యార్థినిలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు ఫోటోగ్రఫీలో నైపుణ్యాన్ని సంపాదించుకున్నట్లయితే మంచి ఆదాయాన్ని ఆర్థించవచ్చున్నారు ప్రస్తుత కాలంలో ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ లో మంచి ఉద్యోగ అవకాశాలు అందుకోవచ్చు అన్నారు ఫోటోగ్రఫీ రిసోర్స్ పర్సన్ అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎం గురు మోహన్ రెడ్డి మాట్లాడుతూ పండగలు పెళ్లిళ్లు వంటి శుభకార్యాలు జరిగేటప్పుడు ఫోటో షూటింగ్ కు వేలు లక్షలు ఖర్చు చేస్తున్నారని దీనిని ఒక స్వయం ఉపాధిగా ఉపయోగపడుతుందన్నారు 30 రోజులు పాటు విద్యార్థినిలకు ఫోటోగ్రఫీలో ఆధునికమైన మెలుకువలు నేర్పించి అందమైన చిత్రాలను చిత్రీకరించే నైపుణ్యాన్ని ఉచితంగానేర్పిస్తామన్నారు సర్టిఫికేట్ కోర్సును అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ జి విజయలక్ష్మి దేవి డాక్టర్ సి వి కృష్ణవేణి అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు..




# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# పేస్-2 జగనన్న ఆరోగ్య సురక్ష

## ఎంపీడీవో జయశ్రీ..

**వల్లూరు మేజర్‌న్యూస్ :** ఫేస్-2 జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని శుక్రవారం పైడి కాలువ లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి జయ శ్రీ తెలిపారు. ఈ శిబిరంలో ఆయా గ్రామ ప్రజలకు వైద్య చికిత్సలతో పాటు మందులను కూడా అందించడం జరుగుతుందన్నారు. ప్రతి శుక్రవారం ఆయా గ్రామ సచివాలయ పరిధిలో ఈ జగనన్న సురక్ష క్యాంపును నిర్వహిస్తామన్నారు. అంతేకాకుండా6వతేదీశనివారంమండలపరిషత్ కార్యాలయంలో కమలాపురంశాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్ కానుక ఉత్సవాలనునిర్వహించడంజరుగుతుందన్నారు.ఆడుదాంఆంధ్రాక్రీడా పోటీల్లో భాగంగాఏపీమోడల్‌స్కూల్‌లోబ్యాడ్మింటన్‌పోటీలను ఎంపీడీవో ప్రారంభించారుసచివాలయంస్థాయిలోశుక్రవారం కోకో పోటీలతో ముగుస్తాయన్నారు..



# చల్లా రాజగోపాల్ యాదవ్ చేతుల మీదుగా సంజీవని హాస్పిటల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** శ్రీ సంజీవిని ఫిజియోథెరపీ ఆర్థో అండ్ న్యూరో రిహాబిటేషన్‌హాస్పిటల్‌క్యాలెండర్‌నడాక్టర్‌సర్వేశ్‌ఆహ్వానమేరకురాష్ట్ర బీసీనాయకులుప్రొద్దుటూరుకృష్ణాలయకమిటీచైర్మన్‌షూటింగ్‌బాల్‌కడప జిల్లా అధ్యక్షులు చల్లారాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యం లో నూతన క్యాలెండర్లు ఆవిష్కరించారు.



# శ్రీ ఇష్టకమ్యార్థ కాలభైరవని దర్శించుకున్న కాశిభట్ల సాయినాథ్ శర్మ..



**కడప మేజర్‌న్యూస్ :** కడప ముక్ సాహెబ్ కొట్టాలులో వెలసిన శ్రీ ఇష్టకామ్యార్థ కాలభైరవ స్వామి జయంతతి ఉత్సవాల సందర్భంగా గురువారం స్వామి వారిని పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సాయినాధ శర్మ దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఆయనకు ఆలయ మర్యాదలతోఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆయన ఆలయ సంప్రదాయాలతో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా కాశీపట్ల సత్య సాయి నాథ శర్మ మాట్లాడుతూ, శ్రీ కామ్యార్థ కాలభైరవ స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, స్వామివారి జయంతిని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఎంతో పుణ్య కార్యక్రమమని ఆయన తెలియజేశారు, అనంతరం శ్రీకామ్యార్థకాలభైరవ స్వామి విశేషాలను గురించి ఆలయ అర్చకులు కాశీపట్ల సాయినాధశర్మకు వివరించడం జరిగింది, అంతేకాకుండా ఆలయ ఆవరణలో ఉన్న అమ్మవారి విగ్రహాల గురించి ఆయనకు వివరించడం జరిగింది.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకొండి

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని కోటకొండ పంచాయతీ ఎగువ సుగాలి తండాలో వికసిద్భారత్ కార్యక్రమం నిర్వహించారు. మారుమూల ప్రాంతాలలోని గిరిజన ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ పిలుపునిచ్చారు.ఈసందర్భంగాపంచాయతీలలోని లబ్ధిదారులకు ఆయుష్మాన్ భవ హెల్త్ కార్డులు, ఉజ్వల పథకం కింద గ్యాస్ ఉచిత కనెక్షన్ల పరికరాలు సర్పంచులు తులసమ్మ, తాళ్ల అరుణ, ఎంపీటీసీ కవిత పద్మనాభరెడ్డి లు పంపిణీ చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాల క్యాలెండర్ ఆవిష్కరణ తోబాటు దేశ ప్రధాని నరేంద్ర మోడీ సందేశం మరియు అభివృద్ధి పథకాలలఘు చిత్రాన్ని ప్రదర్శించారు. బిజెపి కోఆర్డినేటర్ మనోహర్‌గౌడ్, మండల బిజెపి అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ఎంఈఓ త్యాగరాజు, ఉపాధి ఏపీవో అంజనప్ప,ఏఈలుఅశోక్,హరినాథ్,మాజీ సర్పంచ్ రెడ్డప్ప నాయక్, వాటర్షెడ్ చైర్మన్ మల్లికార్జున, సచివాలయ అధికార బృందం, ప్రజలు పాల్గొన్నారు.




## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# స్కౌట్ శిక్షణతో విద్యార్థులలో ధైర్య సాహసాలు పెంపొందుతాయి

**అన్నమయ్య బ్యూరో, మేజర్‌న్యూస్ :** స్కౌట్ శిక్షణతో విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి, అంకితభావం, ధైర్యసాహసాలు పెంపొందుతాయని అన్నమయ్య జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రెటరీ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. గురువారం రాయచోటి నియోజక వర్గం లోని గాలివీడు మండల కేంద్రం లోని బాలుర, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, గాండ్లపల్లి, నూలివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన యూనిట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని గౌరవ కమిషనర్, డీఈవో ప్రధానోపాధ్యాయులను ఆదేశించడం జరిగిందన్నారు. అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం వారంలో రెండు పీరియడ్స్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కు కేటాయిం చడం జరిగిందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌లో 12 నుండి 32 మంది వరకు విద్యార్థులు ఉంటారన్నారు. పాఠ శాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా యూ నిట్లను ఏర్పాటు చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. తమ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల లో ఒకరిని స్కౌట్స్ మాస్టర్‌గా, మరొకరిని గైడ్స్ కెప్టెన్‌గా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నియమించు కోవచ్చు న్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌సర్టిఫికెట్‌గలవిద్యార్థులకువిద్య,ఉద్యోగ అవకాశాలలో ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం రిజర్వేషన్ సౌర్యం కలదన్నారు.విద్యార్థులుఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకునే విధంగా ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యాయులు తగిన చర్యల చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ పిల్లి నాగరాజ,అసిస్టెంట్‌స్టేట్‌ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీ కర్‌ప్రధానో పాధ్యాయులు మొహిద్దిన్ భాష, దుర్గేశ్వర్‌రాజు,సుధాకర్,ఉపాధ్యాయులు మహేశ్వరయ్య, శివారెడ్డి, వెంకటయ్య, పిడిలు గంగరాజు, వాణిశ్రీ, వరదరాజ, ఫయాజ్ భాష పాల్గొన్నారు.



## 8న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా జయప్రదం చేయండి

-నియోజకవర్గ ఏపీ ఎంఆర్పిఎస్ ఏపీ ఎం ఎస్ ఎఫ్ అధ్యక్షుడు కొమ్ము రఘు రాముడు



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఏపీ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలో జమ్మలమడుగు నియోజకవర్గ ఏపీ ఎం ఎస్ ఎఫ్ అధ్యక్షునిగా నియమించిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, నా మీద నమ్మకంతో నియమించడానికి కారకులైన జిల్లా ముఖ్య కార్యదర్శి సహదేవుడు మాదిగ, కడప జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య మాదిగ, రాష్ట్ర డప్పు చర్మ కళాకారుల అధ్యక్షులు నాగభూషణం మాదిగ ల అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు జమ్మలమడుగు నియోజవర్గ ఏపీ ఎం ఎస్ ఎఫ్ అధ్యక్షుడు కొమ్ము రఘు రాముడు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు దండు వీరయ్య మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 8 వ తేదిన సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్న నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిస్ కేసుల్లోని ముద్దాయిలకు పోలీస్ స్టేషన్లో ఇచ్చే 41 సి ఆర్ పి స్టేషన్ బెయిల్ రద్దు చేయాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిస్ కేసుల్లోని బాధితుల పక్షాన పోలీసులు ఉన్నతాధికారులు పక్షపాతంగా విచారణ చేపట్టాలని, ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నియోజకవర్గ చట్టం ప్రకారం దళిత గిరిజనులకు పెండింగ్లో ఉన్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి బాధ్యత కుటుంబాలను ఆదుకోవాలని, దేశవ్యాప్తంగా ఉన్న దళిత గిరిజన సామాజిక భద్రత పింఛన్ వయా పరిమితిని50 సంవత్సరాలకు తగ్గించి ప్రతినెల 6000 రూపాయలు పంపిణీ చేయాలని, దళిత గిరిజనులకు ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్ట ప్రకారంబాధితకుటుంబాలకునష్టపరిహారంగా,ప్రభుత్వ ఉద్యోగం, వ్యవసాయ భూమి,ఇంటినివాసస్థలం,రాష్ట్రప్రభుత్వాలునిష్పక్షపాతంగా అమలు చేయా లని,డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏపీ ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాలైన, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలువిరివిగాపాల్గొనికార్యక్రమాన్నిజయప్రదంచేయాలని పిలుపించారు.

## నేటి నుండి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

– ఎంపిడిఓ భానుప్రసాద్ వెల్లడి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఈ నెల 5వ తేది నుండి 11 వరకు 22 విలేజ్ హెల్త్ క్లినికుల పరిధిలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందని మదనపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి భాను ప్రసాద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం అయన మాట్లాడుతూ సి.టి.యం పీ.హెచ్.సీ పరిధిలో వున్న 10 విలేజ్ హెల్త్ క్లినిక్ లు,బొమ్మనచెరువు పీ.హెచ్.సీ క్రింద వున్న 10 విలేజ్ హెల్త్ క్లినికులు చెంబకూరు పీహెచ్సి క్రింద వున్న 2 విలేజ్ హెల్త్క్లినిక్‌లు (మాలెపాడు, పెంచుపాడు) నందు యం.పి.డి.ఓ ఆధ్వర్యంలో ఆయా మెడికల్ ఆఫీసర్లు, స్పెషలిస్ట్ డాక్టర్లచే ఉచిత వైద్య చికిత్సలు అందిం చబడునన్నారు.కావున ఆరోగ్య సమస్యలు వున్న ప్రజలందరూ మీమీ విలేజ్ హెల్త్ క్లినిక్ పరిధిలో క్యాంపు జరిగే తేదీలలో ఆధార్ కార్డు నకలు,ఆరోగ్యశ్రీ కార్డుతో హాజరై కోవిడ్ నిబంధనలు మాస్క్ ధరించి క్యాంపుకు హాజరు కావాలని కోరారు.అలాగే మండల స్థాయిలో జిల్లా పంచాయతీ ఆఫీసర్ లేదా స్పెషల్ ఆఫీసర్, జిల్లాస్థాయిలో కలెక్టర్ డియం అండ్ హెచ్ ఓ ఆధ్యర్యంలో క్యాంపులు నిర్వ హించబడునని చెప్పారు.ఈక్యాంపులకుమండల అధ్యక్షులు, జిల్లా ప్రాదేశిక సభ్యులు,మండల ప్రాదేశిక సభ్యులు, సర్పంచులు,వార్డు మెంబర్లు,ప్రజా ప్రతినిధులు,వాలంటీర్లు హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలిపివేత

**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్టేట్ ప్రాంతంలోని సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా దిగువ తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ జేఇ శివ దినేష్ వెల్లడించారు. పిల్లస్వామిగుట్ట, శ్రీరామనగర్, ఇమామ్ నగర్, పుల్లయ్యతోట, కాటా రామయ్య ప్రాంతంతోపాటుతిరుమల థియేటర్ సెంటర్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం9నుంచిమధ్యాహ్నం2.30గంటలవరకు విద్యుత్ ఉండదన్నారు. **ఆయా గ్రామాల్లో విద్యుత్ నిలిపివేత..**మండల పరిధిలోని రామిరెడ్డిపల్లి, ముతుకూరు గ్రామాల్లో నేడు శుక్రవారం విద్యుత్ ఉండదని జేఇ శివ తెలిపారు. మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. రైతులు, వినియోగ దారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## వికలాంగులకు మహిళా దివ్యాంగురాలు వెంకటలక్ష్మి దుస్తులు వితరణ

అంధులు కాదు లూయీ బ్రెయిలీ వారసులు – నగరిగుట్ట కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న



**పులివెందుల మేజర్‌న్యూస్ :** సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు , అటువంటి ప్రధానమైన కళ్ళు లేకపోయినప్పటికీ అంతులేని ఆత్మవిశ్వా సంతో అద్భుతాలు సృష్టించిన లూయిస్ బ్రెయిల్, హెలెన్ కెల్లర్ , అంధకవి శూరదాసు , అంధగణితబ్రహ్మ లక్కోజు సంజీవరాయ శర్మ, ఆంగ్లకవి జాన్ మిల్టన్ లాంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని దివ్యాంగులు ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని,అన్నిఅవయవాలు సక్రమంగా ఉండి కూడా, సమాజానికి ఎటువంటి ఉపయోగంలేని వ్యక్తులతో పోల్చితే, అవయవాలు లేకపోయినా, అద్భుతాలు సృష్టిస్తున్న విభిన్న ప్రతిభావంతులే అందరికీ స్ఫూర్తి ప్రదాతలని నగరిగుట్ట 26వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు.అంధుల పిప్రదాత లూయి బ్రెయిల్ 215 వ జయంత్యో త్సవాలను పురస్కరించుకొని పులివెందుల పట్టణం పుల్లారెడ్డి ఆసుపత్రి సమీపంలో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నగరిగుట్ట 26వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న దివ్యా%శీ%గులతో కలిసి లూయిస్ బ్రెయిల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం నగరిగుట్టలో పేపర్ ప్లేట్ల తయారీ పరిశ్రమ ఏర్పాటుచేసిన విభిన్న ప్రతిభా వంతురాలు వెంకటలక్ష్మి ఆర్థిక సాయంతో 20 మంది దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. తాను అవయవలోపంతో బాధపడుతున్నప్పటికీ, తన తోటి వికలాంగులకు చేయూతనందించిన వెం కటలక్ష్మిని పలువురు అభినందిస్తూ, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వికలాం గుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి , కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న , పేపర్ ప్లేట్స్ పరిశ్రమ యజమాని వెంకటలక్ష్మి, రెడ్డి కమ్యూ నిటీ డెవలప్మెంట్ సొసైటీ పులివెందుల నియోజకవర్గ కన్వీనర్ చప్పిడి కృష్ణారెడ్డి , వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షులు ముత్తుకూరు ప్రదీప్ రెడ్డి, ఏపీ రెడ్డి సేవా సంఘం కడప జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రెడ్డి,వికలాంగులనెట్వర్క్‌కార్యదర్శిఆర్. వెంకట సుబ్బయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌కు గుణపాఠం తప్పదు

– టీడీపీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** సీఎం జగన్మోహన్ రెడ్డి మాయ మాటలను ఆయన తల్లి,చెల్లే నమ్మరని ఇక ప్రజలేం నమ్ముతారంటూ టీడీపీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ ఎద్దేవా చేశారు.గురువారం స్థానిక పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవులు,అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్నారు.అధికారం కోసం తల్లి,చెల్లిని పక్కన పెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎప్పుడైతే వారిద్దరిని పక్కన పెట్టి పాలన సాగించాడో అప్పుడే ప్రజల్లో కూడా ఆయనపై ఉన్న నమ్మకం పోయిందన్నారు.తప్పుడు వాగ్దానాలు, అమలుకాని హామీలతో గద్దెనెక్కి ప్రజలనుమోసంచేశాడని విమర్శిం చారు.ప్రజా ద్రోహి జగన్ కు రోజులు దగ్గర పడ్డాయని వచ్చే ఎన్ని కల్లో ఓడించి ఇంటికి పంపేందుకు జనం సిద్ధంగా ఉన్నారని వివరిం చారు.వైసీపీలో వలసలు మొదల య్యాయనిదీంతోతెలుగుదేశం పార్టీకి జనబలం పెరుగు తున్నట్లు స్పష్టం చేశారు.వై నాట్ 175 అని గర్వంగా మాట్లాడిన జగన్ కు ఓటమి భయం పట్టు కుందన్నారు. టీడీపీలో చేరికలను చూసివణుకుతున్నాడనిఆరోపించారు.2024 ఎన్ని కల్లో టీడీపీ-జనసేన విజయం సాధించి సంకీర్ణ ప్రభుత్వాన్నిఏర్పాటుచేస్తామంటూఆయన పేర్కొ న్నారు.కార్యక్రమంలోనాయకులురాటకొండ మధు బాబుప్రతాప్,రాజన్న,రాంబాబులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను వెంటనే అరికట్టాలి

బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు



ఎమ్మార్వో కార్యాలయం దగ్గర నిరసన చేస్తున్న బిజెపినాయకులు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు మండల కేంద్రంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోందని తక్షణమే ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని కోరుతూ జమ్మలమడుగు తహసీల్దార్ కార్యాలయం ముందు బిజెపి యస్సి మోర్చా ఆధ్వర్యంలో నిరసన తెలియజేసిన అనంతరం డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్ కు వినతి పత్రం అందచేశారు. అనంతరం బిజెపి యస్సి మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు మాట్లాడుతూ యదే చ్ఛగా పెన్నానది నుంచి దళారులు ఎలాంటి అనుమతులు లేకుండా అధికార పార్టీ నాయకుల అండదం డలతో గూడెంచెరువు, అంబవరం, గొరిగేనూరు, దానవులపాడు గూడూమాస్తాన్ దర్గా ప్రాంతాల నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుం టున్నారని యస్.ఈ.బి రెవెన్యూ అధికారులు వీరికి అడ్డు చెప్పకపోవడంతో ఇసుక అక్రమ రవాణా దందా మూడు పువ్వులు, ఆరు కాయలు అనే విధంగా కొనసాగుతోందని ప్రతి రోజు రాత్రి పది గంటల నుండి వేకువజాము ఐదు గంటల వరకు ఇసుకను అక్రమంగా తరలించుకు పోతున్నారని. ఇంతలావీరి వ్యాపారం కొనసాగ డానికి దళారులు అధికారులకుఅందిస్తున్న ముడుపులే కారణమని కావున తక్షణమే వీరు చేస్తున్న అక్రమ వ్యాపారంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోం దని ముఖ్యంగా ప్రకృతి వనరులను ఇష్టానుసారంగా కొల్లగొట్టడంతో వైపరీత్యాలు ఏర్పడి అనార్థాలకు దారితీస్తుందని ఇకనైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణా వ్యాపారానికి అడ్డుకట్ట వేసి ప్రకృతి వనరులను కాపాడాల్సిన అవసరం ఎంతైన ఉన్నదనితక్షణమే ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుందవరం రాజు, నాగస్వరం యువరాజ్,ఓరుగంటి పెద్దులయ్య, నాసరి సునీల్, కందుల సురేష్ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీల గుండె అదరదు బెదరదు

–జీతాలు పెంచాలని ఆటో లాగుతూ అంగన్వాడీల నిరసన కార్యక్రమం




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్లలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో యధావిధిగా 24వ రోజున సమ్మె జరిగింది అనంతరం అంగన్వాడిలు అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఆటో లాగుతూ జీతాలు పెంచాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవప్రసాద్ మాట్లాడుతూ. జీతం కోసం అంగన్వాడీలు24రోజులుగా సమ్మె చేస్తూ ఉన్న పట్టించుకోని ముఖ్యమంత్రికి జీతాలు పెంచాలంటూ ఆటో లాగి నిరసన చేయడం జరిగింది. మహిళలైనా అంగన్వాడీలు రోడ్డెక్కి 24 రోజులుగా జీతాలు పెంచమని ఆవేదనతో వారు విన్నవించు కుంటే , వారిపైన 5తేదీన విధుల్లో చేరండి లేకుంటే మీకు ఉద్యోగం తీసేస్తాం అని భయభ్రాంతులను చేస్తున్న ముఖ్యమంత్రికి సుప్రీం కోర్టు తీర్పు అనేది ఉంది అనే ఆలోచన ఉందో లేదో అని వారన్నారు .ఇలాంటి బెదిరిం పులకు ఒడి దుడులకు అంగన్వాడీలు ఏరోజు భయపడలేదని వారన్నారు .ఓటు హక్కుతో రెండు నెలలలోపలముఖ్యమంత్రికుర్చీనే ఊడగొట్టి వేస్తారని వారన్నారు.అంగన్వాడీలకుఅల్టిమేటంజారీ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వము మొండివైఖరి మాని చర్చలకు పిలిపించికనీసవేతనం 26,000 కల్పించాలనిపెన్షన్ గ్రాడ్యుయేట్ అమలు చేయాలని టిఏడిఏ,పిఎఫ్, ఈఎస్ ఇవ్వాలని సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని వారుడిమాండ్ ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటిసభ్యురాలుఓబులాపురంవిజయమ్మ ,పోరుమా మిళ్ల ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు మేరి.వినోదా, దస్తగిరిమ్మ, జ్యోతిమ్మ అంజన్నమ్మ లీలావతి రమాదేవి శ్రీదేవి అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# ఉద్యోగులను వేధిస్తే పుట్టగతులుండవు

## రాష్ట్ర ప్రభుత్వానికి యుటిఎఫ్ హెచ్చరిక



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయులను వేధిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పుట్టగతులుండవని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్‌బాబులు హెచ్చరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కడప కలెక్టరేట్ వద్ద ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు 12 గంటల పాటు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.లక్ష్మీ రాజా, మాదన విజయకుమార్, పాలెం మహేష్‌బాబులుమాట్లాడుతూ తాము అధికారం లోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల న్నింటినీ తక్షణం పరిష్క రిస్తానని హామీ ఇచ్చి, ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయులను నిట్ట నిలువునా మోసం చేశారని ఆరోపించారు. ఈ నాలుగు న్నరేళ్ళ కాలంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒనగూరిందేమీ లేదన్నారు. ఉద్యోగులకు చెల్లిం చాల్సిన పిఆర్సీ, డిఏ, మెడికల్ రీయంబర్స్మెంట్ బకాయిలను చెల్లించకపోగా ఉద్యోగ, ఉపాధ్యా యులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ సొమ్మును సైతం కాజేసి ప్రభుత్వ అవసరాలకు మళ్లించారన్నారు. ఉద్యోగులు తమ పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, గృహ నిర్మాణాల ఖర్చుల కోసం రుణాలకు దరఖాస్తు చేస్తే సంవత్సరాల తరబడి చెల్లింపులు లేవన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగుల తుది చెల్లింపులను సైతం ఈ ప్రభుత్వం చేయడం లేదంటే ఉద్యోగ, ఉపాధ్యాయులను ఏ స్థాయిలో వేధింపులకు గురి చేస్తున్నదో అర్థం చేసుకోవచ్చున్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి భేషుగ్గా ఉందని ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూనే మరోపక్క ఉద్యోగులకు ఒకటో తేదీ జీతాలు కూడా చెల్లించడం లేదన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సీ బకాయిలు 6246 కోట్లు, పిఆర్సీకి ముందు డిఏ బకాయిలు 1136 కోట్లు, పిఆర్సీ తరువాత డిఏ బకాయిలు 4884 కోట్లు, ప్రావిడెంట్ ఫండ్ రుణాలు, అంతిమ చెల్లింపుల బకాయిలు 1000 కోట్లు, ఏపీజీఎల్ఐ రుణాలు, తుది చెల్లింపులు 330 కోట్లు, సరెండర్ లీవ్,ఇతర బకాయిలు 4500 కోట్లు, కలిపి మొత్తంగా 18,096 కోట్ల రూపాయలను ఉద్యోగులకు చెల్లించాల్సి ఉందన్నారు. ఇవి కాక సిపిఎస్ ఉద్యోగుల ఖాతాలకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వాటా సుమారు 2500 కోట్లు ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల పక్షపాతిగా ఉంటానని పదేపదే ప్రకటించుకున్న ముఖ్యమంత్రిఉద్యోగులకుచెల్లించాల్సిన బకాయిలను చెల్లించకపోవడమే ఉద్యోగుల పక్షపాతిగా కొలబద్దనాఅనివారుప్రశ్నించారు. ఈ కార్యక్రమంలోయుటిఎఫ్‌జిల్లాగౌరవాధ్యక్షులు ఎన్.నాగార్జున రెడ్డి, సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి,ట్రెజరర్‌కె.నరసింహారావు జిల్లా కార్యదర్శులు డి.వి.రవీంద్రుడు, సి.శ్రీనివాసులు, కె.చెన్నయ్య, సి.వి.రమణ, కె.మురళీకృష్ణ, ఎల్.చంద్ర ఓబుళ్ రెడ్డి, ఎ.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓబుల్ రెడ్డి, డి.రూతు ఆరోగ్య మేరీ, ఆడిట్ కమిటీ జిల్లా కన్వీనర్ ఎం.ప్రభాకర్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సి.సుదర్శన్, కో కన్వీనర్స్ కె.గంగయ్య, ఎల్.కరీముల్లా, అంధ ఉపాధ్యాయులు పార్థసారథి, లక్ష్మణరావు, ఎం.వెంకటయ్య, ఎస్.రమణా రెడ్డి, బి.వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



# జేఎన్టీయు కళాశాల బీటెక్ ఫలితాలు విడుదల



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల జేఎన్టీయూ కళాశాలలో డిసెంబర్ -2023 నెలలో నిర్వహించినటువంటి బీటెక్ మొదటి,రెండవ,మూడవ సంవత్సరం రెండవ సెమిస్టర్(ఆర్20) సప్లిమెంటరీ,బీటెక్ మొదటి,రెండవ, మూడవ,నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్(ఆర్19) సప్లి మెంటరీ, బీటెక్ మొదటి,రెండవసంవత్సరం రెండవ సెమిస్టర్(ఆర్15) సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ యం. సూర్య నారాయణ రెడ్డి తెలిపారు. ఈ ఫలితాలను కొద్ది సమయంలోనే విడుదల చేసినందుకు గాను పరీక్ష కేంద్ర విభాగాధిపతులైన ప్రొ డాక్టర్ ఎస్ హుస్సేన్ వలి డాక్టర్ యం.సాంబయ్య లను ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ అభినం దించారు. పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్ సైట్ లో పొందుపరిచామని, విద్యార్థులు వెబ్ సైట్ లో పరీక్ష ఫలితాలుతెలుసుకోవచ్చుఅన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ యం.సూర్యనారాయణ ,పరీక్ష కేంద్రవిభాగాలఅధిపతులు,వివిధడిపార్ట్మెంట్‌ల విభాగాధిపతులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు,అన్నదానం




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పార్నపల్లి రోడ్డు రిషి స్కూల్ ఎదురుగా కొలువై ఉన్నటువంటి శ్రీ శిరిడి సాయి బాబా ఆలయంలో గురువారం పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకారంలో స్వామివారు దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా స్వామివారికి ఉదయాస్తమాన పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి మరియు ప్రత్యేక అలంకారంలో స్వామివారు కనువిందుగా దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీ రామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయ ప్రాంగణంలో భక్తుల సహాయ సహకారాలతోప్రత్యేక పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, భక్తులు ఎంతో నమ్మకంతో ఈ ఆలయానికివచ్చితమమొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని వాటిలో భాగంగానే ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు భక్తుల సహాయ సహకారాలతో చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవ నిర్వాహకులు, అన్నదాన ఉదయ దాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలి

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** ఆశా కార్యకర్తలకు 15 వేల రూపాయల గౌరవ వేతనంతో పాటు ప్రభుత్వసెలవులు,సంక్షేమ పథకా లు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగుమస్తాన్, మండల కార్యదర్శి సపా, సునీల్ కుమార్,, ఆశా యూనియన్ నాయకులు ఖతీజాభి, చెన్నమ్మ,లు పేర్కొన్నారు కడపజిల్లా పోరుమామిళ్ళ మండలం టెకూరుపేట లోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలోఆశా కార్యకర్తలునిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూప్రస్తుత పరిస్థితుల్లో నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. అయిత ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు10వేలు వేతనంలో నెలకు 3 వేలు డ్యూటీ సమయంలో ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. టిఏ, డిఎలుచెల్లించటం లేదన్నారు. 24 గంటలు డ్యూటీ చేయాల్సి వస్తుందన్నారు. టైమింగ్స్, సెలవులు లేవు. వర్క్ టెన్షన్లో అనారోగ్యంపాలై చనిపో తున్న వారి సంఖ్య పెరుగు తోందన్నారు. చనిపోయిన వారికి ఎటు వంటి ఎక్స్‌గ్రేషియో చెల్లించడం లేదని, ఆశాలకు సంబంధం లేని టెక్నికల్ వర్క్స్, ఎన్ సిడిసి సర్వేలు లాంటి పనులుచేయిస్తున్నారన్నారు. ఆశాలకు సంబంధం లేని పనులు చేయి ంచడంతో పనిభారంపెరిగిందన్నారు. ఆన్లైన్ పనివలన సొంత డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుంద న్నారు. ఆశా వర్కర్స్ గర్భవతులుగా ఉన్నప్పటికీ ప్రసవ సమయం వరకు డ్యూటీ చెయ్యాల్సి వస్తున్నదన్నారు. ఆశాలకు మెటర్నటీ లీవ్ వర్తింప చెయ్యటం లేదన్నారు. అనారోగ్యం పాలైనా సెలవులుఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం నాసిరక మైన సెల్ ఫోన్స్ సప్లై చేయటంతో అవి ఏమాత్రం పనిచేయడం లేదన్నారు. దీర్ఘకాలంగా సేవలంది ంచిన ఆశాలకు ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో రిటైర్ చేస్తున్నారన్నారు. అర్హత కలిగిన ఆశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయటంలేదన్నారు. గౌరవ వేతనం ఒకేసారి ఇవ్వాలనివారుడిమాండ్‌చేశారు. అనం తరండాక్టం శ్రీవిద్య మేడంకు , సాదు వెంకటేశ్వర్లు, విన్నతి పత్రంఇవ్వడంజరిగింది. ఈ కార్యక్ర మంలో ఆశావర్కర్స్‌యూనియన్ నాయకులు వీరాం జనమ్మ , వెంకట లక్ష్మమ్మ, మహబూబ్ చాంద్, వెంకట సుబ్బమ్మ, జయంతి, విజయ, రజిని, సైదాబీ, ఆదిలక్ష్మి, కుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# కార్మికులకు కనీస వేతనం ఇవ్వకపోవడం వ్యట్టీ చాకిరికి తార్కాణం

## కార్మికుల జీవన ప్రమాణాలు తగ్గుతున్నాయి, రాజీలేని పోరాటాలు చేయాలి - ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** బద్వేల్‌మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సి.ఐ.టి.యు. అనుబంధం) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పదవ రోజు సమ్మె సందర్భంగా "పదవ రోజు మున్సిపల్ కార్మికుల సమ్మెకు ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి హాజరై సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. కరోనాకాలంలో దేశ ప్రజలను కరోనా నుండి కాపాడింది పారిశుద్ధ కార్మికులేనని, కరోనాతో మరణించిన శవాల వద్దకు వారి కుటుంబ సభ్యులు కూడా రాకున్నా పారిశుద్ధ్య కార్మికులు దహనక్రియలు చేసి వారి మానవత్వాన్ని మానవీయవిలువలనుదేశ ప్రజలందరికీ ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. జాతీయ కార్మిక లేబర్ కమిషన్ నేటి ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రతి ఏడూ పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా కార్మికుల జీతభత్యాలు పెంచాలని, కార్మికులు ఆరు సంవత్సరాలు కాలం వరస క్రమంలో ప్రభుత్వ రంగ, ప్రభుత్వ అనుబంధంగా ఉన్న సంస్థల్లో పని చేస్తే వారిని "పర్మినెంట్" చేయాలని ఆదేశించిందన్నారు. పూర్తి సర్వీసు చేసిన వారికి "పెన్షన్ సౌకర్యం" భారత రాజ్యాంగం వెలుగులో కార్మిక చట్టాలు చెబుతున్నాయని, చట్టాలను అమలు చేయాల్సిన ప్రభుత్వాలు, పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, దాటవేస్తున్నారని, ఇలాంటి పాలకులు ప్రభుత్వాలు ప్రజలు, కార్మికులు, పౌర సమాజం కావాలని కోరుకోవటం లేదని వారు తెలిపారు. కార్మికులకు కనీస వేతనం ఇవ్వకపోవడం వెట్టి చాకిరీ కిందికి వస్తుందని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పినా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉలుకు పలుకు లేకుండా అమలు చేయడం లేదని వారు విమర్శించారు. దేశంలోని అసంఘటిత కార్మికులు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని గుర్తు చేశారు. ప్రతి మనిషికి జీవించడానికి పోషకాహారం, బట్టలు, ఇల్లు, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, భారత రాజ్యాంగం ఆర్టికల్ 14 నుండి 21 వరకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లిఖితపూర్వకంగా రాజ్యాంగంలో పొందుపరిచి దేశ ప్రజలకు అంకితం ఇచ్చారని, ప్రజల ఓట్లతో ఎన్నుకున్న ప్రభుత్వాలు, ఎన్నికైన పాలకులు దీనిని విస్మరించి పరిపాలన సాగిస్తున్నారని దానికి కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు నిదర్శనం అన్నారు. రాజ్యాంగానికి లోబడి చట్టాలకు అనుగుణంగా ప్రజారంజక పాలన అందించలేని పార్టీలు, పాలకులు, ప్రభుత్వాలను, ప్రజలు రీ కాల్ చేసే విధానం భారత ఎన్నికల వ్యవస్థలో రావాలన్నారు. నేడు దేశవ్యాప్తంగా ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి, పార్టీలు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చకపోతే పాలకులు ప్రజలకు సంజాయిషీలు ఇచ్చుకునే ఎన్నికల కాలం నేడు మొదలైందని, కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే 2024 దేశవ్యాప్తంగా జరగబోవు 18వ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు, కార్మికులు కలిసి బిజెపిని, వైసీపీని గద్దె దించుతారని హెచ్చరించారు. కార్మికులు సమరశీల పోరాటాలు, రాజీలేని పోరాటాలకు సంసిద్ధం కావాలని, ఎస్.ఎఫ్.ఐ కార్మికుల పక్షాన నికార్షగా పిలుస్తుందని వారు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులకు కనీస వేతనం ఇవ్వకపోవడం ఒట్టి చాకిరికి తార్కాణం



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** పట్టణం లోని మస్టర్ పాయింట్ ఎదుట ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సి.ఐ.టి.యు. అనుబంధం) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త 10వ రోజు సమ్మె సందర్భంగా పట్టణ ఎస్ఎఫ్ఐ మరియు డివైఎఫ్ఐ బాధ్యుడు వినయ్ కుమార్ మద్దతు తెలుపుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనాకాలంలో దేశ ప్రజలను కరోనా నుండి కాపాడింది పారిశుద్ధ కార్మికులేనని, కరోనాతో మరణించిన శవాల వద్దకు వారి కుటుంబ సభ్యులు కూడా రాకున్నా పారిశుద్ధ్య కార్మికులు దహనక్రియలు చేసి వారి మానవత్వాన్ని మానవీయ విలువలను దేశ ప్రజలందరికీ ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. జాతీయ కార్మిక లేబర్ కమిషన్ నేటి ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ప్రతి సం" పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా కార్మికుల జీత భత్యాలు పెంచాలని, కార్మికులు ఆరు సంవత్సరాలు కాలం వరస క్రమంలో ప్రభుత్వ రంగ, ప్రభుత్వ అనుబంధంగా ఉన్న సంస్థల్లో పని చేసే వారిని పర్మినెంట్ చేయాలని ఆదేశించిందన్నారు. పూర్తి సర్వీసు చేసిన వారికి భారత రాజ్యాం గం వెలుగులో కార్మిక చట్టాలు చెబుతున్నాయని, చట్టాలను అమలు చేయాల్సిన ప్రభుత్వాలు, పాల కులు నిర్లక్ష్యం చేస్తున్నారని, దాటవేస్తున్నారని, ఇలాంటి పాలకులు ప్రభుత్వాలు ప్రజలు, కార్మికులు, పౌర సమాజం కావాలని కోరుకోవటం లేదని వారు తెలిపారు. కార్మికులకు కనీస వేతనం ఇవ్వకపోవడం వెట్టి చాకిరీ కిందికి వస్తుందని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు చెప్పినా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉలుకు పలుకు లేకుండా అమలు చేయడం లేదని వారు విమర్శించారు. దేశంలోని అసంఘటిత కార్మికులు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని గుర్తు చేశారు. ప్రతి మనిషికి జీవించడానికి పోషకాహారం, బట్టలు, ఇల్లు, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, భారత రాజ్యాంగం ఆర్టికల్ 14 నుండి 21 వరకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లిఖితపూర్వకంగా రాజ్యాంగంలో పొందు పరిచి దేశ ప్రజలకు అంకితం ఇచ్చారని, ప్రజల ఓట్లతో ఎన్నుకున్న ప్రభుత్వాలు, ఎన్నికైన పాలకులు దీనిని విస్మరించి పరిపాలన సాగిస్తున్నారని దానికి కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు నిదర్శనం అన్నారు. రాజ్యాంగానికి లోబడి చట్టాలకు అనుగుణంగా ప్రజారంజక పాలన అందించలేని పార్టీలు, పాలకులు, ప్రభుత్వాలను, ప్రజలు రీ కాల్ చేసే విధానం భారత ఎన్నికలవ్యవస్థలోరావాలన్నారు. నేడు దేశవ్యాప్తంగా ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి, పార్టీలు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చ కపోతే పాలకులు ప్రజలకు సంజాయిషీలు ఇచ్చుకునే ఎన్నికల కాలం నేడు మొదలైందని, కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే 2024 దేశవ్యాప్తంగా జరగబోవు 18వ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు, కార్మికులు కలిసి బిజెపిని, వైసీపీని గద్దె దించుతారని హెచ్చరించారు. కార్మికులు సమరశీల పోరాటాలు, రాజీలేని పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా కార్యదర్శి శేఖర్, ప్రతాప్,శివ,చిన్న పుల్లన్న ,గ్రేస్సమ్మ, ప్రభావతి మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ గెలుపునకు క్రైస్తవ పాస్టర్లు కృషి చేయాలి

– వైకాపా క్రైస్తవ విభాగం నాయకులు పి.వెంకటేష్,బోనాసి జాన్ బాబు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా క్రిస్టియన్ చైర్మన్ స్టేట్ జాయింట్ సెక్రెటరీలకు పాస్టర్లు ఘనంగా సన్మానించారు. గురువారం రాజంపేట బేతేలు చర్చి నందు రాజంపేట యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు రాష్ట్ర క్రైస్తవ విభాగం వైఎస్ ఆర్సిపి జాయింట్ సెక్రెటరీ పి.వెంకటేష్, అన్న మయ్య జిల్లా వైయస్సార్సిపి చైర్మన్ బోనాసి జాన్ బాబులు నియోజకవర్గపు పాస్టర్లతో సమావేశమై య్యారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం క్రైస్తవులకు చేస్తున్న ప్రయోజనాలను వారికి వివరించారు.రాజంపేటలో సమాధుల స్థలము,ప్రహరీ గోడ,క్రిస్టియన్ కమిటీ భవనము నిర్మాణానికి శాసన సభ్యులకు, రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా మని వారికి తెలియజేయడం జరిగినది.క్రైస్తవుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదన్నారు.భారతదేశంలో మొదటి సారిగా పాస్టర్లును గౌరవించి గౌరవ వేతన మంజూరు చేసిందని గుర్తు చేశారు.ప్రభుత్వం తరపున క్రిస్మస్ పండుగనుజరిగించి నందుకు ముఖ్యమంత్రికి పాస్టర్ల అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోతున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పాస్టర్ల అందరూ సహకరించాలని కోరారు. రాజంపేట శాసనసభ్యులకు,పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని వారి కొరకు ప్రార్థించాలని జాన్ బాబు కోరారు.ఈ కార్యక్ర మంలో అసోసియేషన్అధ్యక్షులుదయ ప్రేమసాగర్, మార్టిన్, పాస్టర్ మార్టిన్‌లూథర్, పాస్టర్ప్రేమ్‌కుమార్, పాస్టర్ ఫిలో మాన్,పాస్టర్ విజయ్ కుమార్,పాస్టర్ జీవ ప్రకాష్,పాస్టర్‌జాన్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# రాజకీయ ప్రయోజనాల కోసం ఆటో డ్రైవర్ల ఉపాధికి గండి కొట్టొద్దు



ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు విజ్ఞప్తి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాజకీయ ప్రయోజనాల కోసం ఆటో డ్రైవర్లకు అన్యాయం చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు.సంక్రాంతి తర్వాత ఏపీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం తీసుకొస్తారనే వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోందని,ఈ నేపథ్యంలో గురువారం మదనపల్లి పట్టణం ఎస్టేట్ ఆటోస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లునిరసనతెలిపారు.ఈ సందర్భంగా ఆటో యూని యన్ నాయకులుమాట్లాడుతూ పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ,కర్ణాటకలోఆయా ప్రభుత్వాలుఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం తీసుకొచ్చాయని, దీంతో ఆ రాష్ట్రాల్లోనే ఆటోరంగంకుదేలైందని,ఆటోడ్రైవర్లు ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏపీ ప్రభుత్వం మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంపై ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటన చేయలేదని,ఒకవేళ ఈ పథకం అమలు చేయాలనే ఆలోచన ఉంటే విరమించు కోవాల న్నారు. మహిళలకు మేలు చేయాలంటే గ్యాస్ ధరలు,నిత్యవసర సరుకులు ధరలు తగ్గించి ఆదుకోవచ్చునన్నారు.ఆటో డ్రైవర్లకు వ్యతిరేకంగా ఏపార్టీ పని చేసినా ఎన్నికలలో ఓటుతో బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ శ్రీరాములు, కార్యదర్శి రెడ్డి బాషా,వైస్ ప్రెసిడెంట్ ఎస్. గంగలప్ప,సెక్రటరీ రెడ్డెప్ప,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాదర్ బాషా,బిఎంఎస్ యూనియన్ కార్యదర్శి ఎస్టేట్ రాజశేఖర్ రెడ్డి,రెడ్డప్ప, నాగార్జున, శ్రీరాములు, చక్రపాణి, రమణ,మస్తాన్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ కాంస్య విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

– ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షులు వరదారెడ్డిగారి నారదరెడ్డి పిలుపు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఈనెల 7వ తేదీన అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షులు వరదారెడ్డిగారి నారదరెడ్డి పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వరదారెడ్డిగారి నారదరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు,రెడ్డి కులస్తుల ముద్దుబిడ్డ,ఆంగ్లేయులను తరిమి కొట్టి, గడగడలాడించిన ఉయ్యాలవాడ నరసిం హారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనం తరం రాష్ట్ర కార్యదర్శి కె.నాగిరెడ్డి మాట్లాడుతూ ఉద్యమ,పోరాటాలతో రెడ్డి కులస్తుల్లో స్ఫూర్తిని నింపిన ఏకైక నాయకుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని కొనియాడారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఆయన త్యాగం ఎప్పటికీ మరువలేనిదన్నారు.ప్రజలంతా నరసిం హారెడ్డి అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలంటూ నాగిరెడ్డి పిలుపు నిచ్చారు.ముఖ్యంగా విగ్రహావిష్కరణతో పాటు రెడ్డి ఆత్మీయ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మస్తాన్ రెడ్డి, నాయకులు వెంకటశివారెడ్డి, రాఘవరెడ్డి,లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరడం హర్షణీయం

ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ



**పీలేరు మేజర్ న్యూస్ :** నేడు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే యువనేత రాహుల్ గాంధీ గారి సమక్షంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ లో వైఎస్సార్ టిపి పార్టీ ని విలీనం చేసి కాంగ్రెస్ పార్టీ లో వైఎస్ షర్మిల చేరడం హర్షణీయం అని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ అన్నారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లా డుతూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలి అనేది వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆఖరి కోరిక అని ఆయన ఆఖరి కోరికను నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీ తో కలసి పని చేయాలిఅని వైఎస్ షర్మిలమ్మ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. రాబోయే 2024 ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య పాత్ర వహిస్తుంది అని తెలిపారు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడవాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా, విభజన హామీలు నెరవేరాలంటే కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా వస్తేనే ఇక్కడ ఉన్న యువత మరియు విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా వస్తాయి అని ఆకాంక్షించారు. రాయలసీమ మరియు ఉత్తరాంధ్రాకి ప్రత్యేక ప్యాకేజీ అదే విధంగా కడప స్టీల్ ప్లాంట్ విశాఖ రైల్వే జోన్ మొదలగు హామీలన్నీ నెరవేరాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు.రాష్ట్రవిభజన వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం అనేక కారణాల వల్ల ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించడం జరిగిందని కానీ రాబోవు ఎన్నికలలో రాజశేఖర్ రెడ్డి గారు తన చివరి శ్వాస వరకు పనిచేసిన జాతీయ కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతారని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్లోని ప్రజలకు తిరిగి సంక్షేమ పథకాలు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అప్పుడే రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని తెలిపారు. దేశంలోనే సెక్యులర్ పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి మళ్ళీ ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు.



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ : శ్రీ సంజీవిని ఫిజియోథెరపీ ఆర్థో అండ్ న్యూరో రిహాబిటేషన్ హాస్పిటల్ క్యాలెండర్ ను డాక్టర్ సర్వేశ్ ఆహ్వాన మేరకు రాష్ట్ర బీసీ నాయకులు ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్ షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్లు ఆవిష్కరించారు.

# వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామం

కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ మంచాల పుష్పరాజు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ లోకి చేరడం పట్ల శుభ పరిణామం అని మండల కోఆర్డినేటర్ మంచాల పుష్పరాజు అన్నారు గురువారం జమ్మలమడుగు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు,కో-ఆర్డినేటర్ మంచాల పుష్ప రాజు మాట్లాడుతూ మా దివంగత ప్రియతమ మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి తన వివరాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ లోకి చేరడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.రాబోయే కాలంలో వైఎస్సార్ ఆశలు ఆశయాలు కొనసాగించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు పోతామని అన్నారు. రాహుల్ గాంధీని 2024లో ప్రధానిచేయడమేధ్యేయంగాపనిచేయాలనిపిలుపనిచ్చారు.టౌన్ ప్రెసిడెంట్ పదముత్తం రాజేష్ , మైలవరం మండలం అధ్యక్షుడు తుపాకుల మహేష్ నాయుడు, ఎస్సీ సెల్ సంజయ్, బీసీ సెల్ ప్రవీణ్, డింపు పాల్గొన్నారు



## కౌన్సిలర్ బాబుల్‌ను పరామర్శించిన సాయినాథ్ శర్మ



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురంలోని 12వ వార్డ్ తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ షేక్ బాబుల్ అనారోగ్యంతో కొద్దిరోజులుగా హాస్పిటల్ లో ఉండి రావడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర టిడిపి మాజీ కార్యదర్శి కాశిభట్ల సత్య సాయినాథ్ శర్మ గురువారం పరామర్శించారు, ఆరోగ్యపరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు, బాబుల్ కు ఏ అవసరం వచ్చిన ఆదుకుంటానని, అండగా ఉంటాను అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు..

## అంగన్వాడీలకు జీతాలు పెంచకపోతే సమ్మె ఉధృతం చేస్తాం




**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో గత 24 రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం వారి న్యాయమైన కోరికలు తీర్చకపోవడం చాలా అన్యాయమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంజీ రామయ్య అన్నారు. గురువారం రైల్వే కోడూరు ప్రాజెక్టు దగ్గర నిరసన తెలిపిన అంగన్వాడీలకుఆయనమద్దతుగానిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిప్రభుత్వంవారికోరికలును సానుకూలంగా స్పందించాలని కోరారు, లేని పక్షంలో అంగన్వాడీలకు జీతాలు పెంచకపోతే, వారి కోరికలు తీర్చకపోతే సమ్మెను ఇంకా ఉధృతం చేస్తామని ఘంటా పథంగా తెలిపారు.

## ఆశా కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**మైదుకూరు మేజర్ న్యూస్ :** ఆశా కార్మికుల సమస్యలను పరిష్కరించాలి ఆశా సమస్యల పరిష్కారం కోసం మైదుకూరు అర్బన్ పి హెచ్ సి సెంటర్ దగ్గర ఆశ కార్మికులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి శ్రీరాములు ఆశ యూనియన్ నాయకురాలు పివి రమణమ్మ మరియు సుజాత మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఆశా కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటూ ఆశా కార్మికుల వేతనాలు పెంచకపోవడం బాధాకరమని ఇప్పటికైనా ఆశా కార్మికుల వేతనాలు పెంచాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని కారుణ్య నియామకాలను జరపాలని నాణ్యమైన బట్టలు ఇవ్వాలని ఫైవ్ జి సెల్లులు ఇవ్వాలని ఆశ ఖాళీలను భర్తీ చేయాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆశా కార్మికులు పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రెడ్డి సోదరులకు ఆహ్వానం

పులివెందుల మేజర్‌న్యూస్ :తొలిస్వాతంత్ర సమరయోధుడు , రెడ్డి ఆత్మగౌరవానికి ప్రతీక ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంశ్యవిగ్రహావిష్కరణ కార్యక్రమానికి రెడ్డిసంఘం సోదరులందరినీ ఆహ్వానిస్తున్నట్లు, ప్రతి రెడ్డి బిడ్డ జనవరి ఏడో తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అందరూ అనంతపురం పట్టణం ఆర్ట్స్ కాలేజీ ఆవరణలోకి చేరుకోవాలని , ప్రతి దేశభక్తుడు ఈ కార్యక్రమంలో ముందుండాలని ఏపీ రెడ్డి సంఘం కడప జిల్లా ఉపాధ్యక్షులు మల్లెకుంట్ల గంగా సతీష్ కుమార్ రెడ్డి సతీష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.లిఆంధ్రప్రదేశ్ రెడ్డిసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పులివెందుల నుండి పెద్దఎత్తున తరలిరావాలని, రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ పులివెందుల నియోజకవర్గ నాయకులు చప్పిడి కృష్ణారెడ్డి ,ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ముత్తుకూరు ప్రదీప్ రెడ్డి, లక్ష్మీ ప్రసన్న, మహేశ్వర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి తదితరులను వికలాంగుల కమ్యూనిటీ భవనంలో కలిసి ఆహ్వానించారు..ఈ సందర్భంగా మురారి చింతలకు చెందిన జనార్దన్ రెడ్డి అనే వికలాంగుడు మోకాలికి పైగా కాలు కోల్పోయిన పరిస్థితిని చూసి చలించిన సతీష్ రెడ్డి ఎలక్ట్రికల్ కాలుకు అయ్యే ఖర్చును ఏపీ రెడ్డి సంఘం సమకూర్చుతుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



## టిడిపి నేత వతన్ నిసార్‌కు దర్గా ఆహ్వానం

**రాయచోటి, మేజర్ న్యూస్:** పట్టణంలోని బండ్లపెంటలో వెలసిన హజరత్ హసన్ దాదా షావలి ఉరుసు ఉత్సవాలలో పాల్గొనాలని కోరుతూ దర్గా కమిటీ చైర్మన్ మహమ్మద్ షరీఫ్ గురువారం రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి వతన్ నిసార్‌కు ఆహ్వాన పత్రికను అందించి గంధం రోజు హసన్ దాదా భక్తులకు అన్నదాన కార్యక్రమం, ఉరుసు రోజు టీవీ గాయని గాయ కులచే గొప్ప సంగీత ఖవ్వాలి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా టిడిపినేతవతన్‌నిసార్‌మాట్లాడుతూదర్గాకోసం తనవంతు సహాయసహాకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా ప్రధాన కార్య కర్తలు పాల్గొన్నారు.



## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారి పల్లి మండలం పెరుమాళ్ళ పల్లి ధన్నాసి తిరుపయ్య (43) బుధవారం రైల్వే కోడూరులో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేటప్పుడు మార్గమధ్యలో మూర్ఛ రావడంతో హుటాహుటిన హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళే లోపు అకస్మాత్తుగా మరణించాడు. గురువారం మృతిడి పార్థివ దేహానికి ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, మండల వైసిపి కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు 25 మందివేలుఆర్థికసహాయాన్నిఅందించారు.జిల్లా వ్యవసాయ శాఖ మండల చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైసీపీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుమల వెంకన్నను దర్శించుకున్న రెడ్యం కుటుంబం

ముందుగా శ్రీ వరాహ స్వామిని దర్శించుకున్న రెడ్యం కుటుంబం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ని గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనం లో తెదేపా రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి రెడ్యం లక్ష్మి ప్రసన్న, కుమారుడు రెడ్యం వెంకట సాయి ప్రత్యూష్ రెడ్డి, తిరుపతికి చెందిన వారి వియ్యంకురాలు శ్రీమతి బి. అది లక్షుమ్మ, అల్లుడు వింటేజ్ కన్స్ట్రక్షన్ ఎండీ బి. ఆర్. వి. సుమంత్ రెడ్డి, కుమార్తె లు శ్రీమతి బి. మౌనిక రెడ్డి, మనువరాళ్లు రియా, విన్యాలు దర్శించుకున్నారు. ముందుగా వారు శ్రీ వరాహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం రెడ్యం మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి కృప తో శ్రీ నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలని తెలుగు ప్రజలు ముఖ్యం గా రైతాంగం పాడి పంటలతో కళ కళ లాడాలని రెడ్యం కుటుంబం ఆకాంక్షించారు.

## జయహో బీసీ సదస్సుకు హాజరైన బీసీ నాయకులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం నందు టిడిపి బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో జరిగిన జయహో బీసీ సదస్సుకు పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ నుండి అధిక సంఖ్యలో బీసీ నాయకులు పాల్గొన్నారు.టీడీపి బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు,బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడెం సిద్దప్ప,రాజంపేట పార్లమెంట్ బీసీసెల్‌అధ్యక్షులుపి.సురేంద్రయాదవ్,తులసీధర్‌నాయిడు,దేరంగుల నారాయణ, మౌలా, నాగమల్లప్ప, డి.శ్రీనివాసులు, వేణుగోపాల్ తదితరులు హాజరయ్యారు.ఈసందర్భంగావారు మాట్లాడుతూ త్వరలో జరుగనున్న శాసనసభ ఎన్నికలకుబిసి శ్రేణులు ఎలా సమాయత్తం కావాలనే అంశాలను చంద్రబాబు నాయుడుక్లుప్తంగావివరించారన్నారు.బీసీలనునమ్మకద్రోహం చేసిన వైఎస్ ఆర్సిపిని ఓడించడానికి బీసీలు అంతా ఏకం కావాలని వారు పిలుపునిచ్చారు.



# రాష్ట్ర అభివృద్ధి కోసం వైసీపీని ఓడించాలి

– బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి కోసం వైసీపీ ని ఓడించాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 48వరోజు గురువారం మునిసిపాలిటీ పరిధిలోని 32వవార్డు వసంతపేట, ఊటుకూరు వీరయ్య స్కూల్ వీధి, మిట్టమడి వీధులలో తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. రాజధానిని అతలాకుతలం చేసిన మూర?పు ముఖ్యమంత్రి జగన్ అని, మరోసారి నమ్మరాదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగ మునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, నాయకులు బద్వేలి రవీంద్రారెడ్డి, రవిశంకర్రెడ్డి, రాజేంద్రనాథ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,శంకర్‌రెడ్డి,ప్రభాకర్‌రెడ్డి,ప్రతాప్ రెడ్డి, రఘునాథరెడ్డి, చిన్నారెడ్డి, నందం రామయ్య, మార్తల శ్రీనివాసులరెడ్డి, పొలంకి రాజారాం, ఆర్యభట్ట మధు, తల్లం బాలాజీ, వీరారెడ్డి, మహేశ్వరరెడ్డి, సుబ్బారావుగారి, విశ్వనాధ్, మాజీ కౌన్సిలర్లు వద్దిబాలుడు, పాములేటి, నరసిం హులు, యర్రన్న, సోమా బాలయ్య, తలారి పుల్లయ్య, టప్పా మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రంగనాథ స్వామి క్యాలెండర్ ఆవిష్కరణ

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్** : పులివెందుల పట్టణంలో వెలసిన ప్రముఖ క్షేత్రమైన శ్రీరంగనాథ స్వామి ఆలయ నూతన సంవత్సర క్యాలెండర్లు గురువారం సాయంత్రం ఆలయ కార్య నిర్వహణ అధికారి కొట్టే వెంకటరమణ, శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్ర ప్రసాద్, కౌన్సిలర్ కొండలరావు తదితరులు ఆవిష్కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ ఆలయంలో క్యాలెండర్లను ఉంచి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. మొట్ట మొదటిసారిగా శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం



ఆలయ క్యాలెండర్లు తీసుకువచ్చిన శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులును అందరూ అభినందించాలని ఈవో వెంకటరమణ పేర్కొన్నారు. స్వామివారి క్యాలెండర్లు ఎంతో శ్రమకోర్చి తీసుకురావడం అందరికీ స్వామి వారి దర్శన భాగ్యం కలిగించడం సంతోషకరమని శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్ తెలిపారు. అలాగే క్యాలెండర్ ను ఎంతో శ్రమకు వచ్చి ప్రచురింప చేసేందుకు ముందుకు వచ్చిన శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులును కౌన్సిలర్ కొండల రావు ,మేడం దినేష్ గుప్తా తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నేత అంగడి నాగేంద్ర, ఫైనాన్షియర్ సర్వేశ్వర, శ్రీ రంగనాథట్రస్ట్చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు, జర్నలిస్ట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ను సద్వినియోగం చేసుకోవాలి

## ఎంపీడీవో మహబూబ్ బీ పిలుపు

**కలసపాడు మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలసపాడు ఎంపీడీవో మహబూబ్ బీ పేర్కొన్నారు. కలసపాడులోగురువారం ఎంపీడీవో మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష నేటి నుండి మొదలు అవుతుందని ప్రతి సచివాలయంలో షెడ్యూల్ ప్రకారం 15 రోజుల ముందు సర్వే మొదలవుతుందని ఆమె అన్నారు.ముందుగా సి హెచ్ ఓ మరియు ఏఎన్ఎం లు ప్రతి ఇంటికి సర్వే కి వెళ్లాల్సి ఉంటుందని ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని అవసరం అయితే వారి దగ్గర ఉన్న కిట్టుతో టెస్టులు నిర్వహిస్తారన్నారు.అనారోగ్యం ఉన్నవారికి టోకెన్ మంజూరు చేసి క్యాంపు తేదీ మరియు స్థలం వివరాలు తెలియజేసి క్యాంపు రోజు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని తెలిపారు.బయోమెట్రిక్ తీసుకోవడానికి మరియు క్లస్టర్ లో ఉన్న ఇళ్లను చూపించడానికి వారితో వాలంటీర్ ని కూడా పంపించడం జరుగుతుందని వాలంటీర్స్ కూడా సి.హెచ్.ఓ. మరియు ఏ,ఎన్,ఎం ,తో వెళ్తారు ఇది క్లస్టర్ పరిధిలో జరుగుతుంది కాబట్టి కొన్ని రోజులు దీనికి కేటాయించడం జరుగుతుందన్నారు.సి హెచ్ఓ, ఏఎన్ఎం లు సర్వే పూర్తి చేసిన కొన్ని రోజుల తర్వాత వాలంటీర్స్ మరల ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలి..జి ఎస్ డబ్ల్యూ ఎస్ వాలంటరీ యాప్‌లో కొన్ని ప్రశ్నలతో కూడిన సర్వేని ఇంటిలో ఉన్న వారిని అడిగి సర్వే పూర్తి చేయాల న్నారు ఆరోగ్య శ్రీ సేవలను వివరిస్తూ ఆరోగ్యశ్రీ కరపత్రా



లను పంపిణీ చేయాలి.. అదేవిధంగా స్మార్ట్ ఫోన్స్ ఉన్న సిటిజన్స్ మొబైల్లో వైయస్సార్ ఆరోగ్యశ్రీ యాప్ఇన్స్టాల్చేయించి దాని యొక్క ఉపయోగాన్ని వివరించాలన్నారు..ప్రభుత్వంఎంతో ప్రతిష్టాత్మకంగాచేపట్టినజగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అత్యుత్తమ బోధన పద్ధతులు అవలంబించాలి

## ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం భాష..




**కడప మేజర్న్యూస్ :** అత్యుత్తమ బోధన పద్ధతుల ద్వారా విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు తమిళనాడు వారి సహకారంతో జాతీయ స్థాయి బోధన అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి గురువారం కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం భాష తెలిపారు ఈ కార్యక్రమం ద్వారా వివిధ రాష్ట్రాల కళాశాల నుంచి అధ్యాపకులు పాల్గొన్నట్లు తెలిపారు బోధన వృత్తికి ఉన్న అవకాశాలు ఆదర్శ ఉపాధ్యాయుని బాధ్యతలు బోధనాపరమైన విధానాలు ఫలితాలు తదితర అంశాలపై హైబ్రిడ్ మోడ్లో అనైన్ అసైన్ కార్యక్రమాలు ఎనిమిది రోజులు పాటు నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా తమిళనాడు రాష్ట్రానికి చెందిన డాక్టర్ అంబుజం అయ్యగారుడాక్టర్ అమరావతి పాల్గొనడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సివి కృష్ణవేణి డాక్టర్ ఎం జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ నోటీసులు దహనం చేసి నిరసన

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం లో ప్రభుత్వం జారీ చేసిన నోటీసులు దహనం చేసి అంగన్వాడీలు నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి మాట్లాడుతూ విధుల్లో చేరకుంటే ఉద్యోగాలను తొలగిస్తామని ప్రభుత్వం జారీ చేసిన నోటీసులకు భయపడిదే లేదని అంగన్వాడీల న్యాయమైన హక్కులు సాధించేవరకు సమ్మె కొనసాగిస్తామని సుప్రీంకోర్టు ప్రకారం గ్రాడ్యుటి ఐదు లక్షల రూపాయలు వేతనాలు, 26 వేల రూపాయలు పదవి విరమణ చేసిన తర్వాత పెన్షన్ వేతనంలో సగం ఇచ్చేదాకా సమ్మె ఆపే ప్రసక్తే లేదని ప్రభుత్వ బెదిరింపులకు భయపడమని అని అన్నారు. అనంతరం ప్రభుత్వం జారీ చేసిన నోటీసులు దగ్ధం చేసి నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి, ప్రాజెక్టు కార్యదర్శి ఓబులమ్మ, సెక్టార్ లీడర్లు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం, గాలివీడు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ నోటీసులు దహనం చేసి నిరసన తెలియజేసిన అంగన్వాడీలు

# యూత్ ఐకాన్ నరేష్ వారింట జన్మదిన వేడుకలు

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఎస్ పి ఎస్ స్కూలుప్రాంగణంలోఆయనరెండవకుమారుడుమొదటిజన్మదిన వేడుకలు బంధువులుస్నేహితులుఆత్మీయులు సమక్షంలో అత్యంత వైభవంగా జరిగాయి బాబుని పెద్దవారు అక్షింతలతో ఆశీర్వదించారు చిట్వేలి మండల పాత్రికేయ ప్రతినిధులురాజకీయ నాయకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పుట్టినరోజు వేడుకలకుహాజరుకావడంజరిగింది.వచ్చిన అతిథులు అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూఆహ్వానించడంనరేష్దంపతులకుఉన్న సంస్కారాన్ని తెలియజేస్తుంది అందరికీ భోజన వసతిని కూడా ఏర్పాటు చేయడం జరిగింది

